

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 3-6-2025 పేజీలు: 21


రైతుల జీవన ప్రమాణాలు పెంచడమే

## డీసీసీబీ లక్ష్యం

డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు





**విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్:** రైతుల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పని పనిచేస్తుందని కోన తాతారావు వెల్లడించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ గా తాతారావు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధిక సంఖ్యలో హాజరైన ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తాతారావును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్లో వేసే పంటలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని రైతులకు అందిస్తామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర అందజేసే విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో పంటల విస్తీర్ణం పెంచేందుకు తమ బ్యాంకు తగిన సహాయ సహకారాన్ని అందిస్తుంది ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఈ బ్యాంకులో 4,48,000 మంది సభ్యులు ఉన్నారని, 2,400 కోట్ల టర్నోవర్ తో ఈ బ్యాంకు పని చేస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఈ బ్యాంకు 1400 కోట్ల రూపాయల విలువైన వివిధ రుణాలను అందజేసిందని, అలాగే ఈ బ్యాంకుకు 100 కోట్ల రూపాయల డిపాజిట్లు కూడా ఉన్నాయని తాతారావు పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 3 వేల కోట్ల రూపాయలు డిపాజిట్లు లక్ష్యంగా ఈ బ్యాంక్ పని చేస్తోందని వివరించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో తమ బ్యాంకు 2,200 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించిందని తెలియజేశారు. బ్యాంకు ఆర్థిక కార్యకలాపాలను మరింత విస్తృత పరిచేందుకు ఆప్కాబ్, నాబార్డ్ సహాయ సహకారాలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ బ్యాంకులు అర్బన్ ప్రాంతాల్లో అందిస్తున్న (తరువాయి 2వ పేజీలో)



## కోట్లు కురిపిస్తున్న కోడి వ్యర్థాలు

- మాఫియాగా మారిపోయిన కోడి వ్యర్థాల తరలింపు
- డంపింగ్ యార్డుకు వెళ్లాల్సిన వ్యర్థాలు చేపల చెరువులకు మళ్లింపు
- ప్రజారోగ్యంతో చెలగాటం..
- ఏటా రూ.7 కోట్లకు పైగా అక్రమార్జన
- ఎమ్మెల్యేల నుంచి కార్పొరేటర్ల వరకు నెలసరి మామూళ్లు
- చేష్టలుడిగి చూస్తున్న అధికారులు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

కోడి మాంసం వ్యర్థాలు అక్రమార్కులకు రూ.కోట్లు కురిపిస్తున్నాయి. దీంతో డంపింగ్ యార్డుకు వెళ్లాల్సిన ఈ వ్యర్థాలు చెపల చెరువులకు వెళుతున్నాయి. ప్రజలకు ప్రాణ సంకటంగా మారుతున్నాయి. ప్రజల ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు.. కాసుల వేటలో నిమగ్నమయ్యారు. మట్టిలో కలిసిపోయే కోళ్ల వ్యర్థాల నుంచి కూడా రూ.కోట్లు వెనకేసుకుంటున్నారు. జీవీఎంసీ పరిధిలో కోళ్ల వ్యర్థాల తరలింపు ప్రక్రియ ఒక మాఫియాగా మారిపోయింది. జోన్ల వారీగా అనధికారంగా వ్యర్థాలను సేకరిస్తూ వాటిని చేరువులకు తరలించేస్తున్నారు. వీరికి ప్రజాప్రతినిధులు అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు. కార్పొరేటర్ల నుంచి ఎమ్మెల్యేల వరకు, జీవీఎంసీలో శానిటరీ ఇన్స్పెక్టర్ నుంచి (తరువాయి 2వ పేజీలో)







# మధురవాడలో నూతన వైశ్యరాజు గోల్డ్ షోరూం ప్రారంభం





- బంగారు, వెండి ఆభరణాలపై ప్రారంభ ఆఫర్
- వెండి వస్తువులపై తరుగు, మజూరి, జీఎస్టీ లేదు
- వైశ్యరాజు జ్యూవలర్స్ షోరూం ఎండీ భద్రగిరి రాజు వెల్లడి

**విశాఖపట్నం, జూన్ 2, మేజర్‌న్యూస్ :** మధురవాడ కార్ షెడ్ జంక్షన్ వద్ద వైశ్యరాజు జ్యూవలర్స్ షో రూం సోమవారం వైభవంగా ప్రారంభమైంది. భవన భూ స్వామి కొవ్వూరి పుండరీకాక్ష రెడ్డి ఈ నూతన షోరూం ను ప్రారంభించారు. జామి భోజరాజు మొదటి కొనుగోలు చేశారు. వైద్య రాజు జ్యూవలర్స్ మేనేజింగ్ డ్కెరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెయిన్ రోడ్డును ఆనుకుని ఈ నూతన షోరూం ఏర్పాటు చేశామన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా 22 కేరట్ బంగారు ఆభరణాలపై ఫ్లాట్ 6 శాతం తరుగుకే ఆభరణాలను పొందవచ్చని , సాధారణ వెండి వస్తువులపై తరుగు, మజూరి ఏమాత్రం వసూలు చేయడం లేదన్నారు. జీఎస్టీని కొనుగోలు తరపున తామే భరిస్తున్నామని భరోసా కల్పించారు. అదనంగా కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై రూ. 12 వేల తగ్గింపు ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే అమలు చేస్తామని చెప్పారు. బంగారు ప్రియులంతా షోరూంకి వచ్చి నూతన వినూత్నమైన ఆభరణాల కలెక్షన్స్‌ను తనివి తీరా చూసి మా ప్రత్యేకమైన బంగారు కలెక్షన్‌లను ఎంపిక చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు జ్యూవలర్స్ ఛెర్మన్ వైశ్యరాజు ఫాల్గుణ రాజు, డ్కెరెక్టర్లు వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

## ప్రజలు పీఎం సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి: శ్యాంబాబు



**విశాఖపట్నం, జూన్ 2 మేజర్ న్యూస్:** ఏపీ ఈపీడీసీఎల్ మధురవాడ డివిజన్ పరిధిలో శ్యాంబాబు సూపరింటెండింగ్ ఇంజనీర్ మరియు పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ డివిజన్ మధురవాడ సారథ్యంలో మధురవాడ డివిజన్ ఆఫీస్ సబ్ డివిజన్లు సెక్షన్ ఆఫీసుల పరిధిలో సాయంత్రం ఆరు గంటలకి హనుమంతవాక జంక్షన్ నుండి బీచ్ రోడ్డు వరకు పీఎం సూర్య ఘర్ పథకములో భాగముగా మధురవాడ డివిజన్ పరిధిలోని మధురవాడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, భీమిలీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, ఆనందపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ , గోపాలపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము నాయుడు, పెందుర్తి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వర రావు, అన్ని సెక్షన్‌ల ఏఈలు, జేఈలులు మరియు విద్యుత్ సింబ్బంది తో భారీ ర్రైాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ప్రజల నుండి విశేష స్పందన లభించినది. ఈ ర్యాలీలో భాగముగా పీఎం సూర్య ఘర్ పథకములో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వ రాయితీ మూడు కిలోమవాట్లకు 78 వేల రూపాయలు మరియు బీసీ కులాల వారికి అదనం గా 20 వేలు రూపాయలు రాయితీ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.

(మొదటి పేజీ తరువాయి)

# కోడి వ్యర్థాలు

పైస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరికీ నెలసరి మామూళ్లు వెళ్లిపోతున్నాయన్నది బహిరంగ రహస్యం.

### రూ.కోట్లలో అక్రమ వ్యాపారం

జీవీఎంసీ పరిధిలో ఉత్పత్తయ్యే కోళ్ల వ్యర్థాల ద్వారా ప్రతి ఏటా రూ.కోట్లలో అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. నగరంలో మాంసం విక్రయ దుకాణాలు 3 వేలకు పైగా ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి రోజు 8 నుంచి 10 వేల కిలోల వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి. కొన్ని ప్రత్యేక రోజులైన పండుగలు, ఇతర సందర్భాల్లో కోళ్ల భారీ విక్రయాలతో ఎక్కువ మొత్తంలో వ్యర్థాలు సమకూరుతున్నాయి. వీటిని వాస్తవానికి కాపులుప్పాడలోని డంపింగ్ యార్డుకు తరలించాలి. అక్కడ యార్డు ఇంచార్జ్ బరువును చూసి స్లిప్ ఇస్తారు. ఇక్కడి నుంచి అసలు వ్యాపారం ప్రారంభమవుతుంది. స్లిప్ ఇచ్చిన తర్వాత ఆ వ్యర్థాలను యార్డులో అన్‌లోడ్ చేయడం లేదు. (తరువాయి 2వ పేజీలో)

అదే వాహనాల్లో జాతీయ రహదారి మీదుగా ఉమ్మడి విశాఖ, తూర్పు గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్కడ చేపల చెరువుల యజమానులకు విక్రయిస్తున్నారు. ఈ వ్యర్లాను కిలో రూ.20 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీని ప్రకారం రోజుకు రూ.1.6 నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుంది. ఏటా రూ.5.76 కోట్లు నుంచి రూ.7.2 కోట్లు వ్యర్థాలతో వచ్చి పడుతున్నాయి.


### నాటి నుంచి నేటి ప్రజాప్రతినిధుల వరకు..

ఈ కోళ్ల వ్యర్థాలు రూ.కోట్లు కుమ్మరిస్తుండడంతో ప్రజాప్రతినిధుల కన్ను దీనిపై పడింది. ఈ అక్రమ దందాపై గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసిన కూటమి నేతలు.. ఇపుడు అదే అక్రమార్జనకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. కాసుల వేట కోసం వారు చేసిన అక్రమాలు ఒక్కొక్కటి ఆ కూటమి ప్రజాప్రతినిధులే కొందరు అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నారు. గత ప్రభుత్వంలో ముగ్గురు గుత్తేదార్లకు కోళ్ల వ్యర్థాల తరలింపు టెండరును కట్టబెట్టారు. కానీ ఆర్నెళ్లలోనే పూర్తిగా పరిస్థితులు మారిపోయాయి. కోళ్ల వ్యర్థాలకు మంచి గిరాకీ ఉండటంతో, నాటి అధికార పార్టీకి చెందిన కొందరు కార్పొరేటర్లు రంగంలోకి దిగి దందాను సాగించారు. తమ వార్డుల్లో వ్యర్థాలు తామే తీసుకుంటామంటూ గుత్తేదార్లకు తెలిపారు. కోళ్ల వ్యర్థాల విక్రయాల్లో మధురవాడ, భీమిలి, ఎంవీపీకాలనీ, తాటిచెట్లపాలెం, కంచరపాలెం, గాజువాక ప్రాంతాల్లోని కొందరు కార్పొరేటర్ల హస్తం ఉందన్న విమర్శలు ఉన్నాయి. వైఎస్సార్సీపీలో కోళ్ల వ్యర్థాల చిచ్చు రేగడంతో, ఒక దశలో ఆ పార్టీ కీలక నాయకులూ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. తాజాగా కూటమి ప్రభుత్వంలోను అదే దందా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల తరువాత టెండర్లు పిలవడంతో ప్రజాప్రతినిధుల సిఫార్సులతో కొందరు ఈ టెండర్లను దక్కించుకున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల నుంచి కార్పొరేటర్ల వరకు ప్రతి ఒక్కరికీ వాటాలు ప్రతి నెలా వెళ్లిపోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

### నిషేధం ఉన్నా..

చికెన్ వ్యర్థాల అక్రమ రవాణా, చేపలకు మేతగా వినియోగించడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖలు 2005లో జీవో ఎంఎస్ 54, 2016లో జీవో ఎంఎస్ 56లను విడుదల చేశాయి. చికెన్ వ్యర్థాల రవాణాను కట్టడి చేయడానికి మండల స్థాయిలో తహసీల్దార్ చైర్మన్‌గా, వీఆర్వో, రవాణా, స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సభ్యులుగా, మత్స్య అభివృద్ధి అధికారి మెంబర్ కన్వీనర్‌గా కమిటీని నియమించారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో నిత్యం ప్రత్యేక వాహనాలతో వందలాది డ్రమ్ముల కోళ్ల వ్యర్థాలను వ్యాపారులు యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇలా అక్రమంగా రవాణా చేస్తున్న కోడి మాంసం వ్యర్థాలను చేపలకు మేతగా వేస్తున్నారు. చికెన్ వ్యర్థాలను మేతగా తింటున్న చేపలు తక్కువ కాలంలో ఎదుగుతున్నాయి. ఈ చేపల్ని తింటున్న ప్రజలు వివిధ రకాల అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా చికెన్ వ్యర్థాలను సక్రమంగా నిర్వహించకపోవడంతో పర్యావరణానికి సైతం హాని కలుగుతోంది. అయినప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారు. వారి కళ్లముందే కోడి మాంసం వ్యర్థాలను డ్రమ్ముల్లో వేసి తరలించుకుపోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమార్జనకు అలవాటుపడిన వ్యాపారులు చెలరేగిపోతున్నారు.

# డీసీసీబీ లక్ష్యం



సేవలకు దీటుగా డిసిసిబి కూడా పనిచేస్తుందని చెప్పారు. ఈ బ్యాంకుకు ఉమ్మడి విశాఖ జిల్లాలో 31 బ్రాంచీలు, 18 ఏటీఎంలు, ఆరు మొబైల్ ఏటీఎంలు ఉన్నాయని వీటిని త్వరలోనే వీటిని పెంచుతామని తాతారావు వెల్లడించారు. విశాఖ డిసిసిబి బ్యాంక్ రాష్ట్రంలోనే గ్రేడ్-ఏ బ్యాంకు గా నిలిచిందని ఆయన తెలిపారు. కాగా డ్వాక్రా గ్రూప్ సంఘాలకు 10 లక్షల రూపాయలు విడుదల చేసే ఉత్తర్వులపై తాతారావు తొలి సంతకం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం తాతారావుకి లభించింది అని చెప్పారు. గత ప్రభుత్వంలో పీఏసీలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయని వాటిని పునరుద్ధరించాల్సిన బాధ్యత తాతారావు పై ఉందని అన్నారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతులకు మేలు చేసే బాధ్యత తాతారావు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్, విశాఖ ఎం.పీ భరత్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, కేఎస్ఎన్ రాజు, గణబాబు, విష్ణుకుమార్ రాజు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్, పసుపులేటి ఉషాకిరణ్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో శ్రీ విశ్వ జూనియర్ కళాశాల ర్యాంకుల మోత



**విశాఖపట్నం, జూన్ 2, మేజర్ న్యూస్:** విశాఖపట్నం శ్రీ విశ్వ విద్యాసంస్థలు జేఈఈ అడ్వాన్స్ లో ర్యాంకుల మోత మోగించింది జేఈఈ ఫలితాల్లో 'శ్రీవిశ్వ జూనియర్ కాలేజి' విజయభేరి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ర్యాంకులు సాధించింది. ఉత్తరాంధ్రలో 'శ్రీవిశ్వ' విద్యాసంస్థలకే సాధ్యమని నిరూపించారు. జేఈఈ పరీక్షల్లో 'శ్రీవిశ్వ జూనియర్ కళాశాల ర్యాంకుల మోత తో విశాఖపట్నంలో టీవిగా నిలబడింది. ఉత్తరాంధ్రలో అత్యధిక ర్యాంక్స్ సాధించిన విద్యాసంస్థగా 'శ్రీవిశ్వ' విద్యార్థులు నిరూపించారు అని తెలిపారు.. వెయ్యి ర్యాంకుల లోపు 7 గురు విద్యార్థులు, 5వేల ర్యాంకుల లోపు 30 మంది స్టూడెంట్స్, 10వేల ర్యాంకుల్లో 52 మందికి చోటు దక్కింది. ప్రముఖ విద్యాసంస్థలు ఐఐటీ, ఎన్ఐటి & ఐఐటీల్లో సీట్లు సాధించేలా ఘనత సాధించారు. వివిధ క్యాటగిరిల్లో 31, 151, 519, 592, 706, 765, 953, 1522, 1917, 2396 ర్యాంకులతో 'శ్రీవిశ్వ' సంచలనం సృష్టించింది. ఉజ్వల భవిష్యత్ దిశగా అడుగులు వేస్తున్న విద్యార్థులను శ్రీవిశ్వ విద్యాసంస్థల ఛైర్మన్ కె. ధర్మరాజు, డైరెక్టర్ పి. సూర్యానారాయణ విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. గత ఎన్నో సంవత్సరాలుగా మా విద్యాసంస్థల నుండి అత్యుత్తమ ఉన్నతమైన తరాలను ఎంతో మంది విద్యార్థిని. విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడ్డారని చైర్మన్ ధర్మరాజు. డైరెక్టర్ సూర్యనారాయణ తెలిపారు. విశాఖపట్నంలో. క్వాలిటీ ఎడ్యుకేషన్, ఇవ్వటానికి ఎంతో కృషి చేస్తున్నామని వెల్ ట్రైన్డ్ అధ్యాపకులే విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యాబోధన అందించడానికి కృషి చేస్తున్నామని ఈనాటి విజయం అని అందరికీ అభినందనలు తెలిపారు..




## మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో రాహుల్ కళ్యాణ మండపం నుండి సోమవారం ఏషియన్ పెయింట్ వారి ఉచిత సంచార వైద్య సేవలు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ సంచార ఉచిత వైద్య సేవలు ప్రారంభించడం జరిగిందని,ఎలమంచి నియోజక ప్రజలందరూ కూడా ఈ ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, ఏవి సత్యనారాయణ, ఆడారి శ్రీకాంత్ , మొల్లేటి ఆనంద్ , మల్ల కాలే శ్వరరావు, కోయిల గంగాధర్, ఎల్లపు సంతోష్, వీర మహిళ సరోజినీ, సరస్వతి,, కాండ్రేగుల నూక అప్పారావు,సూరిశెట్టి శివాజీ వేగి కృష్ణ, , సూరిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సినీదర్శకుడు గుణశేఖర్ సోదరుడు దుర్గాప్రసాద్ కన్నుమూత



**నర్సీపట్నం, జూన్ 2, మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ దర్శకుడు గుణశేఖర్ సోదరుడు కర్రి దుర్గా ప్రసాద్ ఆదివారం నర్సీపట్నంలో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వ్యాపార రంగంలో స్థిరపడిన దుర్గాప్రసాద్ గతంలో వెన్నెల సాహితీ సంస్థ కార్యదర్శిగా పనిచేశారు.

అప్పట్లో నర్సీపట్నం కిరాణా వర్తక సంఘంలో కీలక బాధ్యతలు చేపట్టారు. ఆయన మరో సోదరుడు కర్రి రామ్ గోపాల్ కూడా సినీ నిర్మాతగా కొనసాగుతున్నారు. కాగా తన సోదరుడు మరణం తమ కుటుంబానికి తీరని లోటని రాంగోపాల్ తెలిపారు. నర్సీపట్నంలో దుర్గాప్రసాద్ భౌతికకాయాన్ని పట్టణ ప్రము ఖులు. నాయకులు వర్తకులు సందర్శించి నివాళులు అర్పించారు.

# యోగాతో శారీరక, మానసిక, ఆరోగ్యం

**– దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉండాలంటే యోగ చేయాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**నర్సీపట్నం, జూన్ 2, మేజర్‌న్యూస్:** యోగా సాధన తో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట లో గల అల్లూరి సీతారామరాజు పార్క్ లో ఏర్పాటుచేసిన మెగా యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నాలుగు మెగా ఈవెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కృష్ణదేవిపేట అల్లూరి సీతారామరాజు పార్క్ లో యోగ సాధన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. యోగ మన సమగ్ర జీవన విధానమని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగు పరిచే శక్తివంతమైన సాధనమని తెలిపారు. జిల్లాలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని , వారు మండలాల్లో, గ్రామాలలో యోగ శిక్షణ అందిస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలకు యోగా శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని, యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మన ఆరోగ్యం కొరకు ఋషులు రూపొందించిన యోగ సాధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. శారీరక ఇబ్బందులు కలవారు కూడా సాధన చేయుటకు అనుగుణంగా యోగాసనాలు రూపొందించడం జరిగిందని, వారి శరీరానికి అనువైన యోగాసనాలు ప్రతి ఒక్కరూ సాధన చేయాలన్నారు. యోగ సాధన తో మధుమేహం వంటి వ్యాధులు నియంత్రణలో ఉంచుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి వివి రమణ, జిల్లా టూరిజం అధికారి కే మనోరమ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కే లావణ్య, తాసిల్దారు ఎల్బీ రామారావు, ఎంపీడీవో మరియు ఇతర అధికారులు, సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు, యోగా సాధకులు పాల్గొన్నారు.

# నేడు దేవరాపల్లిలో సన్యాసమ్మ ఒడ్డు పండుగ

**దేవరాపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలోని గ్రామ దేవత శ్రీ సన్యాసమ్మ అమ్మవారి ఒడ్డు పండుగ మంగళవారం జరుగుతుంది. ప్రతి ఏడాది జూన్ మొదటి మంగళవారం ఈ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల అమ్మవారి ఉత్సవ ఊరేగింపు రద్దయింది. యధావిధిగా అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకోవచ్చునని శ్రీ సన్యాసమ్మ ఆలయ ధర్మకర్త వరదపురెడ్డి లలితా నాయుడు సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీ చేస్తా

**వైసిపి జండా కప్పుకొని చనిపోతా మాజీ ఎమ్మెల్యే**



**అచ్చుతాపురం, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే యు.వి రమణ మూర్తి రాజు అతిథి గృహంలో తన అధ్యక్షతన జరిగిన వెన్నుపోటు కార్యక్రమంపై కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ హైమావతి పాల్గొన్నారు వీరు మాట్లాడుతూ గత పాలనలో వైసిపి కార్యకర్తలకు అన్యాయం జరిగిన మాట నిజమైనవి అన్నారు కార్యకర్తలకు జరిగిన అన్యాయం జగన్ కూడా తెలుసుకున్నారని తెలిపారు వైసీపీ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని కార్యకర్తలకు అగ్ర తాంబూలాలు ఖాయమని తెలిపారు పార్టీని మరింత ప్రతిష్టం చేయాలని కార్యకర్తలు వెన్నెముకల కృషి చేయాలని అన్నారు ఐక్యంగా పనిచేస్తే పార్టీని అధికారులకి తీసుకు రావాల్సిన బాధ్యత కార్యకర్తల భుజాలపై ఉందన్నారు మే 4 జరగబోయే వెన్నుపోటు ర్యాలీను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి యు వి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ నుంచి ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మాజీ ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు అన్నారు కొండకర్లలో కన్నబాబు రాజు అధిక గృహంలో ఎలమంచిలి నియోజకవర్గ వైసిపి నాయకుల సమావేశం జరిగింది కూటమి పాలనలో పేదలు అష్ట కష్టాలు పడుతున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేయడం ఖాయమన్నారు సూపర్ సిక్స్ పేరుతో పేద ప్రజలను మోసగించారని మండిపడ్డారు తాను పార్టీ మారతారని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని చనిపోయే వరకు వైసీపీలోనే కొనసాగుతానని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉంటానని కార్యకర్తలు సాక్షిగా మాట ఇచ్చారు నా ప్రాణం పోయే రోజు వరకు పార్టీ జెండా పట్టుకొనే ఉంటానని నా ప్రాణం పోయేటప్పుడు కూడా జండా కప్పుకొని ఉంటారని అన్నారు స్వార్ధపరులు మాత్రమే పార్టీలు మారుతారని గతంలో వైసీపీలో చేరడానికి తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యాను దాంతో తెలుగుదేశం కండువా కప్పుకున్నానని పాయకరావుపేట అనితను గెలిపించాలని అప్పట్లో చంద్రబాబు నాకు చెబితే నా సొంత డబ్బులతో అనితను గెలిపించ అని అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారిపై మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు, మండల ఎంపీపీ కోన బుజ్జి ఎలమంచిలి నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ యూత్ అధ్యక్షులు మరియు సర్పంచ్ సియాద్రి బుజ్జి, సర్పంచులు మారిశెట్టి సూర్యనారాయణ, గొర్ల నూకరాజు, పంచదారల పైడిరాజు, సత్య రావి శోభన్ బాబు, ధూళి వెంకు నాయుడు, కారుకొండ గోంగూలి శ్రీను, కొమ్మోజు ఈశ్వరరావు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా బీమా చెక్కు పంపిణీ



**మునగపాక, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండల లో పాటిపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు కోయిలాడ మారుతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సూచన మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా ఐదు లక్షల బీమా చెక్కును ఎమ్మెల్సీ కె నాగబాబు చేతుల మీదుగా మారుతి తల్లికి చెక్కు ను మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగేంద్రబాబు మాట్లాడుతూ జనసేన సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, అన్నారు,. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, పి మూర్తి, డి రామచంద్రరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



**నెల్లిమర్ల, జూన్ 2, మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, దీన్ని నిరసిస్తూ ఈనెల 4న పూసపాటిరేగలో నిర్వహించే వెన్నుపోటు దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వైసిపి మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు పిలుపునిచ్చారు. నెల్లిమర్లలో సోమవారం ఆయన వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పాలనలోనే 50 మంది వైసిపి సానుభూతి పరులను హత్య చేశారని, వందల మందిని జైళ్ల పాలు చేసి హింసించారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాదిలో ఒక్కటి కూడా నెరవేర్చలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం పాలనపై దృష్టిసారించకుండా కక్షసాధింపులకు పూనుకుంటుందని చెప్పారు. సమావేశంలో వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, వైసిపి మండల ఉపాధ్యక్షులు చనమల్లు తులసి, నాయకులు కోట్ల పైడినాయుడు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన సంతుకు సత్కారం





**పూసపాటిరేగ, జూన్ 2, మేజర్ న్యూస్:** స్పోర్ట్స్ మీట్ లో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన కంది వలస కు చెందిన సంతును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గోల్డ్ మెడల్ సాధించిన సంతు తోపాటు ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాలను కూడా అందజేశారు. మే 21 నుంచి 23 వరకు విజయవాడలో జరిగిన భారతి స్పోర్ట్స్ ఒలంపిక్స్ మీట్ లో 100 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించగా, రెండు వందల మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించాడు. పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో సి డబ్ల్యూ ఎస్ ఎన్ చదువుతున్న ప్రత్యేక అవసరాల పిల్లల విభాగంలో రాష్ట్రస్థాయిలో ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నాడు. అందులో భాగంగా విజయనగరం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రత్యేకించి సత్కరించి అభినందించారు. ప్రత్యేక అవసరాల పిల్లల ఇన్స్ట్రక్టర్ బంగారు నాయుడు కోచ్ గా వ్యవహరించగా అతను కూడా మంత్రి సత్కరించారు. దివ్య పిల్లలకు మంత్రి శ్రీనివాస్ చేతుల మీదుగా ఉపకారణాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత యంత్రాంగం కూడా పాల్గొన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం గడపొచ్చని ఎంపీడీఓ సుదర్శనం, తహశీల్దార్ సుదర్శనరావు అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా రామతీర్థంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగాశనాలు వేశారు. వారు మాట్లాడుతూ యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శంకర్ జగన్నాథం, ఎపిఎం సురేష్, ఎపీఓ రామారావు, సీడీపీఓ అనంత లక్ష్మి, సతివాడ పిహెచ్ సి వైద్యులు అనిల్ కుమార్, ఆశలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలి



**నెల్లిమర్ల, జూన్ 2, మేజర్ న్యూస్:** అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ సుదర్శనరావుకి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వం సుమారు 1400 మంది పేదలకు నివాసయోగ్యం కాని స్థలం కొండపై ఇళ్లపట్టాలు ఇచ్చిందని, నిర్మాణ సామగ్రిని తీసుకుని వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం లేక లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేసుకోలేదని చెప్పారు. వారికి నివాసయోగ్యమైన స్థలంలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఇంటి నిర్మాణానికి గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని కోరారు.

## ప్రైవేట్ లే అవుట్‌లో నీటి వాగులు పారకుండా చదును చేయడంపై రైతుల ఫిర్యాదు



**పూసపాటిరేగ, జూన్ 2, మేజర్ న్యూస్:** మండలంలోని చౌడమ్మ అగ్రహారం సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు లేఅవుట్లో పోరంబోకు భూములను ఆక్రమిస్తూ లేఅవుట్ అక్రమ నిర్మాణం చేపట్టడంపై చోడమగ్రహారం పంచాయితీకి చెందిన రైతులు, నాయకులు కలిసి తాసిల్దార్ గోవిందకు సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. చోడమ్మ అగ్రహారం జాతీయ రహదారిని ఆనుకుని జాతీయ రహదారి నానుకొని ఓ ప్రైవేటు యజమాని వాగులు వంకలు కలుపుకొని అవుట్ వేస్తున్నారని, ఫలితంగా చెరువులకి వెళ్లాల్సిన నీటి వాగులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి కల్వర్టులు కూడా వాగులనీరు వెళ్లకుండా లేఅవుట్ గోడ నిర్మాణాలు చేపట్టడంతో పాటు పోరంబోకు భూములను కూడా ఆక్రమించారంటూ రైతులు తాసిల్దార్ గోవింద కు వివరించారు. వాగుల ద్వారా ద్వారా ప్రవహించే నీరు చెరువులకు మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా పోరంబోకు భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు తాసిల్దార్ గోవిందను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు వాళ్ల జయరాం, పిల్ల అప్పలనాయుడు, గొర్లె రమణ, గొర్లె అప్పలనాయుడు, గుడివాడ అప్పలనర్సి, మహంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# సూపర్ సిక్స్ పథకాలు అమలు అయ్యేది ఎప్పుడు?

## సీపీఐ నాయకులు



**బొబ్బిలి జూన్ 2, మేజర్ న్యూస్:** గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే లీజు పేరుతో గిరిజనుల భూములను కొనుగోలు చేస్తున్న వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలి సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం అవుతున్న ఎన్నికల్లో ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక్క పింఛన్లు పెంపుదల తప్ప ఈ సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ పథకాలు ఏవి అమలు కాలేదు అన్నారు. అర్హులైన పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే బొబ్బిలి మండల పరిధిలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలు అయినటువంటి కృపవలస, దీవెన వలస,. రామన్న వలస, సీయోను వలస.మ, చిన్న అక్కెనవలస గ్రామాలను అందుబాటులో ఉండే పంచాయతీలో చేర్పించాలని. గిరిజన గ్రామాలకు రోడ్లు మంచినీరు. విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే లీజు పేరుతో గిరిజన భూములను కొనుగోలు చేస్తున్న వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జరుగుతున్న ప్రభుత్వ భూములు కబ్జాపై రెవెన్యూ యంత్రాంగం విచారణ చేపట్టి. ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ మండల కార్యదర్శి తాడంగి ఎండు దొర. సిపిఐ పట్టణ కార్యదర్శి. మునకాల శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు కే సత్యనారాయణ. జి తవుడు తదితరులు పాల్గొన్నారు.

### నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే

# కఠిన చర్యలు: వెంకటయ్య



**రామభద్రపురం, జూన్ 2 మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి వి.వెంకటయ్య హెచ్చరించారు. వ ఎండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఈ నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వ్యాపారులపై నిఘా పెట్టామన్నారు. అలాగే ఏ ఒక్క రైతు హెబ్రీ పత్తి విత నాలు సాగుచేయరాదన్నారు. దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. అప్పటికీ రైతులు ఈ హెచీటీ పత్తి విత్తనాలు సాగుచేసినట్టు తమ దృష్టికి వస్తే వంట ఏ సమయంలో ఉన్నా ట్రాక్టర్తో దున్నించడంతోపాటు పెట్రోల్ పోసి తగలబెడతామని హెచ్చరించారు. అలాగే లైసెన్సు డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బిల్లులు, విత నాల సంచులు వంట కాలమయ్యేటప్పటి వరకు ఉంచుకోవాలన్నారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్లో వరి విత్తనాలు పోసే ముందు రైతులు మొలకశాతం నిర్ధారించుకోవాలన్నారు. సుమారు వం ద విత్తనాలు గుడ్డలో నానబెట్టి 80 శాతం పైబడి విత్తనాలు నాటితేనే వీటిని సాగుచేయాలన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కు సంబంధించి 1352 వరి విత్తనాల బస్తాలను సిద్ధంగా ఉంచావ ఎని, కేజీకి రూ.5% సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 1121 రకం వరి విత్తనాలు 780 క్వింటాళ్లు, ఆర్ఎల్ 15 క్వింటాళ్లు, సోనామసూరి 72 క్వింటాళ్లు, సాంబమసూరి 320 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రైతులకు ఖరీఫ్ సీజన్కు సరిపడా విత్తనాలు అందించడానికి అన్ని చర్యలు తీసుక ఎంటున్నామని తెలిపారు. మరో 150 క్వింటాళ్లు వరి విత్తనాలు అదనంగా తెప్పించడానిక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఏఈవో సునీత కూడా పాల్గొన్నారు.




## మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

**-సంస్థ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస, జూన్ 2, మేజర్‌న్యూస్:** పేదలకు సేవ చేసేందుకు మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గేటు ప్రాంతంలో చిట్టమ్మ క్వార్టర్స్ లో ఉన్న మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ 9వ వార్షికోత్సవాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో సేవాగుణం ఎంతో గొప్పదని, సేవ చేసేందుకు విమలమ్మ సేవా సంస్థ ముందుకు వచ్చి 9 సంవత్సరాలుగా నిరంతరం తమ సేవలను కొనసాగిస్తుందన్నారు. సేవా సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి పేదలకు వస్త్ర దానాలు, మెరిట్ స్కాలర్ షిప్పులు, ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. కరోనా సమయంలో తమ సేవలను అందజేసి ఎంతోమందిని ఆదుకున్నారని తెలియజేశారు. ప్రతి ఏడాది వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు చేపట్టి అందరి మన్ననలు పొందాలని తెలియజేశారు. సమాజ సేవ ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సేవా సంస్థ వార్షికోత్సవ సందర్భంగా 30 మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొదలవలస రమేష్, స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మెండ శ్రీనివాసరావు, సెక్రెటరీ మెండ శంకర ప్రసాద్, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం

**-కూటమి మోసాలను ఎండగట్టేందుకే వెన్నుపోటు దినం కార్యక్రమం -పార్టీ శ్రేణులు కదలి రావాలి - వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు పిలుపు**



**ఆమదాలవలస, జూన్ 2, మేజర్‌న్యూస్:** మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. ఆమదాలవలసలో తన కార్యాలయం వద్ద విలేఖర్ల సమావేశంలో సోమవారం మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 4 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయంలో ఏడాదిలోనే రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలనను చూస్తున్నమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రశ్నిస్తూ వెన్నుపోటు దినం కార్యక్రమంతో చంద్రబాబు కళ్లు తెరిపిస్తామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేషామా అని అవేదన చెడుతున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది గడుస్తున్నా అమలు చేయకపోవడం కూటమి అసమర్థ పాలనను నిదర్శనమని తెలిపారు. హామీలను అమలు చేయకపోగా వాలంటీర్లు తొలగింపు , రేషన్ వాహనాలను తొలగించి ఎంతో మందిని రోడ్డున పడేశారన్నారు. కూటమి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందని అన్నారు. ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రశ్నించేందుకు ఆమదాలవలసలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైకాపా పార్టీ నాయకులు , కార్యకర్తలు,అభిమానులు,న్ని వర్గాల ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, జూన్ 2, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం క్లాత్ బ్యాగ్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్య నివారణలో భాగంగా సాంప్రదాయ వనరులు నుంచి విద్యుత్,సౌర శక్తితో నడిచే వాహనాలను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడిరచారు.జూన్ 5వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు క్లాత్ బ్యాగ్ లను అవిష్కరించారు. కాలుష్యం నుంచి మన శ్రీకాకుళంను సంపూర్తిగా విముక్తి కలిగిద్దాం. ప్లాస్టిక్ బయో డిగ్రేడబుల్ కాదు. ప్రకృతిని నాశనం చేస్తుంది. పశువులు, పక్షులు, జలచరాలు, మన ఆరోగ్యానికి,3 ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లు ప్రమాదకరమే.వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా అవరోధన కలిగిస్తుంది,ప్లాస్టిక్ బ్యాగ్‌లు ఉన్న చోట మొక్కలు మొలకెత్తవు,భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాల కోసం ఇవాళే నిర్ణయం తీసుకోండని, ప్లాస్టిక్ కవర్‌కి బదులు,జ్యూట్ లేదా క్లాత్ బ్యాగ్‌లు వాడండి ఆయన కోరారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**పోలాకి, జూన్ 2, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులువలస జంక్షన్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన యువ నాయకులు జడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య. అనంతరం కృష్ణ చైతన్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అబద్దాల ప్రభుత్వముగా మారిపోయిందని, ఏడాది అవుతున్న ఇచ్చిన హామీలు మరచి, ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. ఈదులువలస జంక్షన్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో వైసీపీ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. జగన్ పిలుపుమేరకు,హామీలు ఇచ్చి వాటిని మరిచిన వైనాన్ని ప్రజలకు వివరించేందుకు ఈనెల 4వ తేదీన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా కార్యక్రమం కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దాడ దమయంతిబైరాగి నాయుడు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ జాయింట్ సెక్రటరీ చింతు రాఘవరావు, మండల అధ్యక్షులు కణిత కృష్ణారావు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోటు పోస్టర్ ఆవిష్కరణ



**ఆమదాలవలస, జూన్ 2, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 4 వ తేదీన ఆమదాలవలసలో ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్, పార్టీ జిల్లా పరిశీలకులు కుంభ రవిబాబు, ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ తెలిపారు. ఈ మేరకు పార్టీ విడుదల చేసినపోస్టర్ ఆవిష్కరణను సోమవారం ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆవిష్కరించారు.నియోజక వర్గం కేంద్రంలో వెన్నుపోటు కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఓట్లు వేసిన ప్రజలకు బాబు ఏ విధంగా వెన్నుపోటు పొడిచాడు అంటే ఆడ బిడ్డ నిధి అంటూ ఆడ బిడ్డలకు వెన్నుపోటు, ఉచిత బస్సు అంటూ మహిళలకు వెన్నుపోటు,తల్లికి వందనం అంటూ పిల్లలకు వెన్నుపోటు, 50 సంవత్సరాలు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టి మైనారిటీలకు వెన్నుపోటు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగులకు వెన్నుపోటు, ప్రతి రైతుకి ఆర్థిక సహాయం అంటూ రైతులకు వెన్నుపోటు, ఈ విధంగా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన భారత దేశ చరిత్రలో ఏకైక నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని విమర్శించారు.ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేసుకున్న కూటమి ప్రభుత్వం నేడు అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా మోసం చేస్తుందని అన్నారు. ఇలాంటి పరిపాలనకు ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని చెప్పారు. ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన ప్రభుత్వంపై ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనిని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జే ఈ ఈ అడ్వాన్స్‌లో జాతీయస్థాయి 18 ర్యాంక్



**నరసన్నపేట, జూన్ 2, మేజర్‌న్యూస్:** దేవాది గ్రామానికి చెందిన ధర్మాన రుత్విక్ సాయి జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 18వ ర్యాంకు సాధించి తన సత్తా చాటాడు. ఓబీసీ విభాగంలో జాతీయ స్థాయి మొదటి ర్యాంకు పొందారు. ధర్మాన రుత్విక్ సాయి, తండ్రి ధర్మాన శంకర్ నారాయణ,తల్లి కొండాల లత ఉపాధ్యాయులగా పనిచేస్తున్నారు.

## ఐఐటీ అడ్వాన్‌లో సత్తా చాటిన వినయ్



**సంతబొమ్మాళి, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఐఐటి అడ్వాన్స్ లోసంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన మణిపాత్రుని వినయ్ కుమార్ సత్తా చాటాడు. వినయ్ ఓపెన్ కేటగిరి లో 9920 ర్యాంక్ ను, ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరి లో 1224 ర్యాంక్ సాధించాడు. వినయ్ విశాఖపట్నం నారాయణ విద్యా సంస్థల పాఠశాల, కళాశాలలలో చదువు కున్నాడు. ఈ విద్యార్థి నాన్న శ్రీనివాస్ సంతబొమ్మాళి మండలంలో ప్రముఖ దినపత్రిక లో సీనియర్ పాత్రికేయునిగా పనిచేస్తుండగా తల్లి సునీత గృహిణి. వీరి అక్క నవ్యశ్రీ కాకినాడ లో బీటెక్ సి ఎస్ ఈ లో థర్డ్ ఇయర్ చదువుతుంది. వినయ్ తాతగారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత స్వర్గీయ మణిపాత్రుని.నరసింహమూర్తి ఆదర్శంతో చదివి అడ్వాన్స్ లో ర్యాంక్ సాదించానని వినయ్ కుమార్ తెలిపాడు. వినయ్ కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## రేషన్ పంపిణి కార్యక్రమములో పాల్గొన్న పల్లా



**పెదగంట్యాడ, జూన్ 2, మేజర్‌న్యూస్:** రేషన్ పంపిణి లో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరలా పాత పద్ధతిలో రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల 1 నుండి 15 వ తేదీ వరకు ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మరలా సాయంత్రం 4:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు ప్రజలకు వీలైన సమయములో వెళ్లి తీసుకునేలా నూతన రేషన్ పంపిణీ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. అందులో భాగంగా 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా ఆయన చేతుల మీదుగా రేషన్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి భారముగా, ప్రజలకు ఇబ్బందికరముగా ఉన్న ఇప్పటి పంపిణీ వ్యవస్థను రద్దు చేసి ప్రజలు అవకాశం ఉన్న సమయాలలో వచ్చి తీసుకునే విధముగా ఈ ప్రభుత్వం ఆలోచన చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోన్ , పెద గంట్యాడ తహసీల్దార్ అమల,రెవెన్యూ,సచివాలయ,ప్రజా పంపిణీ సిబ్బంది, స్తానిక డీలర్ల తో పాటు గాజువాక టీడీపీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ స్థానిక కూటమి నాయకులు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి,నమ్మి అప్పారావు,ములకలపల్లి పెంటయ్య, కోన చిన అప్పారావు, ములకలపల్లి ప్రకాష్ , పెద్దాడ సోము నాయుడు, గోక్యాడ ముత్యాలు, శ్రీమురిరి శ్రీనివాస రావు, మొల్లి పెంటి రాజు,బస అప్పల రెడ్డి,కడవల రమణ,సింహాద్రి, మోల్లీ రమణ,అప్పల నాయుడు, ఊరుకుటి అప్పారావు, రాజు, వంశీ,రాజు భాయి,అప్పన్న, సోము నాయుడు, నాగరాజు,పులి శ్రీరామ రెడ్డి,నీలాపు అప్పల రెడ్డి,సింహాచలం,రమణ,గంగరాజు,కనక రాజు,సరోజినీ,సన్యాసమ్మ,అప్పల స్వామి,చంటి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా హబ్ గా గాజువాక : ఎంపీ శ్రీభరత్



**పెదగంట్యాడ, జూన్ 2, మేజర్‌న్యూస్:** క్రీడా హబ్ గా గాజువాకను తీర్చిదిద్దుతామని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీభరత్ అన్నారు.జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ లో రూ.9 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన ఇండోర్ స్టేడియం,ఈత కొలను,ఓపెన్ ఆడిటోరియంలను స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్,మేయర్ పీలా శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ విశాఖ నగరంలో గాజువాక ప్రాంతానికి ఒక ప్రాధాన్యత ఉందన్నారు.క్రీడాకారులకు అనువైన వేదికగా స్టేడియం నిలుస్తోంది అన్నారు.పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ గాజువాకలో మరో 8 క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.జాతీయ అంతర్జాతీయ క్రీడలకు గాజువాక వేదిక కావాలని ఆకాంక్షించారు.మేయర్ పీలా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది అన్నారు.కౌన్సిల్ లో ప్రతిపాదించిన వెంటనే నిధులు కేటాయించామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి,డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి,గాజువాక ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,పల్లా శ్రీనివాస్,రౌతు శ్రీనివాస్,లేళ్ల కోటేశ్వరరావు,రాజాన రామారావు,బట్టు సూర్య కుమారి,జోనల్ కమిషనర్ శేషాద్రి,పుచ్చా విజయ్ కుమార్,తిప్పల రమణారెడ్డి,రట్టి వాసు,బైపిల్లి గాంధీ,గోమాడ వాసు,కృష్ణ,స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు,నాగేశ్వరరావు,స్వరూపా రాణి,మంగ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### : సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ



**విశాఖ క్రైం, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ స్టేషన్లలో గల సదరు అధికారులను విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశించారు.ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సోమవారం 121 ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 121 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా అందజేసినారని వెల్లడించారు. ఫిర్యాదులను పరిశీలించి, ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించ వలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్



**గాజువాక, జూన్ 2, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 66వ వార్డు పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ వార్డు నాయకుల సమక్షంలో ఏర్పాటు చేసిన వెన్నుపోటు దినం పోస్టర్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిప్పల దేవన్ రెడ్డి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.. ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 4వ తేదీన నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహించే వెన్నుపోటు దినం కాస్త కూటమి ప్రభుత్వానికి గుండెపోటు దినం కావాలని తల్లి కి వందనం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు నెరవేర్చని ఈ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ ఇమ్రాన్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జూన్ 4న 'వెన్నుపోటు దినం'గా పాటించాలని,రాష్ట్ర కూటమి ప్రభుత్వ అబద్ధపు హామీలను ప్రజలకు తెలియజేయాలని దీనికి కార్యకర్తలు,ముఖ్య నాయకులందరూ సమాయత్తం కావాలని అన్నారు. సమావేశం అనంతరం..... రాజకీయాల్లో ఒక సాధారణ సగటు కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి జీవీఎంసీ 66 వార్డు కార్పొరేటర్,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్,ఇప్పుడు రాష్ట్ర యువజన అధికార ప్రతినిధిగా మహ్మద్ ఇమ్రాన్ ఎదిగిన తీరు పట్ల 66వార్డు కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు...

## అనుమతి లేని నిర్మాణం పై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు

**విశాఖపట్నం, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఎటువంటి అనుమతులు లేకుండా , అనధికార నిర్మాణం చేస్తున్న బిల్డర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు .మాధవధార లోని తమ ఇంటిని ఆనుకుని ఉన్న 120 గజాల స్థలం లో బిల్డర్ గ్రూప్ హౌస్ నిర్మిస్తున్నారని, తమ స్థలాన్ని ఆక్రమించి సెట్ బాక్స్ ఏమి వదలకుండానే నిర్మాణం చేపట్టడం వల్ల భవిష్యత్తులో ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉందని పొరిగింటివారైనా మూల శ్యామలరావు కలెక్టరేట్ లోని ప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. వెంటనే చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదివరకే జీవీఎంసీలు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ,బిల్డర్ యధావిధిగా నిర్మాణం చేపడుతున్నాడని పేర్కొన్నారు. మాధవధార, జీవీఎంసీ కళ్యాణ మండపం సమీపంలోని ఇంటి నెంబర్ : 39-20-62/1 ను ఆనుకుని వున్న ఈ స్థలానికి 15 అడుగుల రోడ్డు మాత్రమే వుంది అన్నారు. సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకెళ్ల ఇప్పటిదాకా పట్టించుకోలేదని ఆరోపించారు. జీవీఎంసీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, బిల్డింగ్ ప్లాన్ కు అనుమతి లేకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారు. స్థలం ముందు బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. గత రెండు వారాలుగా జీవీఎంసీ దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.

## కార్మికులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి




**భీమునిపట్నం, జూన్ 2, మేజర్‌న్యూస్:** భీమిలి జమ్ము చెరువు పక్కనే ఉన్న ఆడిషా రిసార్ట్ యాజమాన్యం దిగివచ్చి కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు మధురవాడ భీమిలి జోన్ కమిటీల ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా. సిఐటియు, భీమిలి మధురవాడ జోన్ కమిటీ నాయకులు రాజ్ కుమార్ మాట్లాడుత ఈ విషయమే యాజమాన్యాన్ని సంప్రదించగా సరైన విధంగా స్పందించలేదని అందుకే ధర్నా చేపట్టవలసి వచ్చిందని అన్నారు. భీమిలి సిఐటియు జోన్ కార్యదర్శి రవ్వ నర్సింగరావు, ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు మాట్లాడుతూ భీమిలి ప్రాంతంలో ఇటువంటి కాంట్రాక్టర్లు బిల్డర్లు కార్మికులకు వేతనాలు కూలీలు ఇలా పెండింగ్ ఎప్పుడూ పెట్టలేదని ఫస్ట్ టైం అడిషా రిసార్ట్ యాజమాన్యం ఇలా చేస్తుందని, తక్షణం కార్మికులకి ఇతర సిబ్బందికి పెండింగ్ బకాయిలు వెంటనే ఇవ్వాలని, మరల ఇప్పుడు ఇటువంటి పరిస్థితి తీసుకురావద్దని, యాజమాన్యాల సంబంధించిన స్టాప్ కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాధ్యత కార్మికులు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్స్‌లో రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతం



**ఆరిలోవ, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో ఒక పెద్ద ముందడుగుగా, కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నం తమ ఆధునిక వైద్య సదుపాయాలతో 100 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ మైలురాయి, రోగి సంరక్షణ, మరియు అధునాతన శస్త్ర చికిత్సా సాంకేతికతకు ఒక నూతన దశను సూచిస్తోంది.ఆధునిక టెక్నాలజీతో, మంచి అనుభవం కలిగిన డాక్టర్లతో ఈ శస్త్రచికిత్సలు అత్యంత ఖచ్చితత్వంతో జరిపారు. ఈ రోబోటిక్ టెక్నాలజీ వల్ల రోగులకు తక్కువ నొప్పితో, త్వరగా కోలుకునే అవకాశం లభిస్తుంది.కేర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ చికిత్సల్లో ముందుంది. ఈ సందర్భంగా సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. రవి చంద్ర మాట్లాడుతూ, "100 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు పూర్తిచేయడం మా బృందానికి గర్వకారణం, ఇది మా వైద్య నైపుణ్యం పట్ల రోగులు ఉంచే నమ్మకానికి నిదర్శనం.రోబోటిక్ సహాయంతో చేసే శస్త్రచికిత్సలు ఖచ్చితంగా, సురక్షితంగా ఉంటాయి, రోగులు త్వరగా కోలుకుంటారు" అని తెలిపారు. కేర్ హాస్పిటల్స్ విశాఖపట్నం, సీఓఓ మయూక్ చౌధురీ మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో రోబోటిక్ శస్త్రచికిత్సల కేంద్రంగా కీర్ హాస్పిటల్స్ ఎదుగుతోంది. ఆధునిక పరికరాలు, నిపుణులైన డాక్టర్లు, రోగి కేంద్రిత వైద్యం, ఇవన్నీ కలిపి మేము ఈ ఘనతను సాధించాం. విశాఖపట్నంలోనే ప్రపంచస్థాయి వైద్యం అందించడమే మా లక్ష్యం" అన్నారు..కేర్ హాస్పిటల్స్, విశాఖపట్నంలో 100 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతం అయ్యింది.

## జీవీఎంసీ పీజీఆర్ఎస్‌కు 57 వినతులు



**విశాఖపట్నం, జూన్ 2 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్)కు 57 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 57 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 09, 3వ జోన్ కు 06, 4వ జోన్ కు 04, 5వ జోన్ కు 13, 6వ జోనుకు 08, 8వ జోన్ కు 05, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 12 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగమునకు 05, రెవెన్యూ విభాగమునకు 07, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 26, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 01 కలిపి మొత్తంగా 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కృష్ణారావు, శ్రీనివాసరావు, కె.వి.ఎన్.రవి, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, యుసిడి - పి.ఒ డి.లక్ష్మి, డిపిఓలు ఎం.వీ.డి ఫణి రామ్, ఎల్.సురేష్, సివిఒ డా.ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, ఏసీబీ వెంకట్రావు పాల్గొన్నారు.

## శ్యాంసుందర్ సేవలు శ్లాఘనీయం



**విశాఖపట్నం, జూన్ 2 మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన పదవీ విరమణ చేస్తున్న కార్యనిర్వహక ఇంజినీర్ శ్యాంసుందర్‌కు జ్ఞాపిక ఇచ్చి, శాలువాతో సత్కరించిన అనంతరం మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ సేవలో వివిధ హెూదాలలో పనిచేస్తూ ప్రతి అంశంలో తనదైన శైలిలో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ, ఎల్లప్పుడూ సమయపాలన, నిబద్ధత, విధుల పట్ల అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సున్నిత మనస్కుడిగా అందరి మన్ననలను పొంది సౌమ్యుడిగా పేరొందిన ఈఈ శ్యాంసుందర్ అందరికి ఆదర్శప్రాయుడని, వారియొక్క అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని, మిగతా జూనియర్ ఉద్యోగులు వారినుంచి సలహాలు సూచనలను తీసుకొంటూ ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం వారియొక్క శేష జీవితం ఆనందముగా, ఆరోగ్యముగా గడపాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు, ఎస్టేట్ అధికారి దయానిధి, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, డీఎఫ్ఒ సుజాతా శివానీ, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, మధుసూదన్ రావు, దుర్గాప్రసాద్, సుధీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్నాచింగ్ కేసులో
## ఇద్దరు నేరస్తుల అరెస్ట్










**విశాఖ క్రైం , మేజర్ న్యూస్:** బంగారు గొలుసు స్నాచింగ్ కేసులో ఇద్దరు నేరస్తులను పోలీసుల అరెస్టు చేశారు. బాధితురాలు ఉరుకుటి నూకాలమ్మ (60) పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వేగవంతంగా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఉరుకుటి నూకలమ్మ ఆమె తన చిన్న కుమారుని ఇంట్లో నివసిస్తున్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతిరోజూ ఆమె కుమారుడు, కోడలు, వారి పిల్లలు బెడ్‌రూమ్‌లో నిద్రిస్తారు. ఆమె ప్రధాన హాలులో, కిటికీ దగ్గర నిద్రిస్తుంటారు. మే 26న రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులు నిద్రించగా, నూకాలమ్మ కిటికీ దగ్గర తలుపు వేసుకుని పడుకున్నారు. మే 27న అర్ధరాత్రి 2గంటల ప్రాంతంలో, ఆమె గాఢనిద్రలో ఉండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి కిటికీ దగ్గరికి వచ్చి, ఆమె మెడలో ఉన్న రెండు పేటల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు. ఆమె అరుపులు విని, ఆమె కుమారుడు సన్యాసిరావు బయటకు వచ్చి, పల్సర్ బైక్‌పై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు పారిపోతున్న దృశ్యం చూశాడు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించినా, బంగారు గొలుసుతో పరారయ్యారు. దీంతో ఆమె పోలీసులను సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో స్నాచింగ్ కేసు నమోదవడంతో, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డిసిపి (క్రైమ్స్) కె.లతా మాధురి, ఎడిసిపి (క్రైమ్స్) మోహన్ రావు పర్యవేక్షణలో జోన్-2 ఏసీపీ డి. లక్ష్మణరావు, సౌత్ సబ్ డివిజన్ - క్రైం ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస్ రావు ఆద్వర్యంలో ఎస్సై ఏ. మన్మధరావు,పిసి లు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి క్లూస్ సేకరించారు. పోలీస్ క్రైం టీం ఉత్తమ దర్యాప్తు నైపుణ్యం చూపుతూ, నిందితుల సమాచారం సేకరించి, జూన్ ఒకటిన రాత్రి 8 గంటలకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి ఈ కేసులో మొత్తం రూ.56,250 ల విలువైన రెండు పేటల బంగారు గొలుసు, పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గాజువాక ప్రాంతానికి చెందిన చేపల ఆనంద్ (24), పెదగంట్యాడ ప్రాంతానికి చెందినకంబాల శ్రీరాజు (22) లను నిందితులుగా పోలీసులు గుర్తించారు. నిందితులు ఇద్దరూ స్నేహితులు. చెడు అలవాట్లు, లగ్జరీ జీవితానికి అలవాటుపడి, సులభంగా డబ్బు సంపాదించాలని భావించి, స్నాచింగ్‌కు పాల్పడ్డారు. ఇధి వరకే నేరస్తులు పై కేసు లు ఉన్నాయి, సస్పెక్ట్ షీట్స్ కూడా ఉన్నాయి. **ప్రజలకి పోలీసుల విజ్ఞప్తి:** ఒంటరిగా బయటకు వెళ్లే సమయంలో మహిళలు , ముసలి వారు బంగారు ఆభరణాలు ధరించకుండా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వెలుగు లేని చోట్లలో, రాత్రివేళ ఒంటరిగా నడవకుండా ఉండాలని చెప్పారు. బైక్‌లో అనుమానాస్పదంగా వెంబడించేవారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. హాండ్స్ బ్యాగ్ ను రోడ్డుకి అతి దగ్గర కాకుండా లోపల వైపు పెట్టుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నడవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. "112" నెంబర్‌ను స్మార్ట్‌ఫోన్‌లో హాట్‌కీగా సెట్ చేసుకొని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే డయల్ 112 కు కాల్ చేయాలన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఎల్.హెచ్.ఎం.ఎస్ యాప్ తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. విలువైన వస్తువులను బీరువాల్లో ఉంచి తాళం వేసి భద్రంగా ఉంచాలని తెలిపారు డబ్బులు, వస్తువులు దిండు కింద లేదా బయట దాచే అలవాటును మానుకోవాలని తెలిపారు. ప్రధాన కాలనీల్లో స్థానికులు కలసి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులు కోరుతున్నారు.

## గెడ్డల్లో పూడికలు తొలగించండి: మేయర్




**విశాఖపట్నం, జూన్ 2 మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ప్రధాన గెడ్డలు, కాలువలు పొంగిపొర్లకుండా వెంటనే పూడికలను తొలగించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులను మేయర్ ఆదేశించారు. సోమవారం ఆయన జోన్-6 లో 87,88, జోన్-3 లో 18,19 వార్డులలో వార్డు కార్పొరేటర్లు బొండా జగన్నాథం,మొల్లి ముత్యాలు, గొలగాని మంగవేణి, నొల్లి నూక రత్న, జోనల్ కమిషనర్లు, బి ఆర్ ఎస్ శేషాద్రి, కె.శివ ప్రసాద్ లతో కలసి ఆ యా వార్డులలో విస్తృత పర్యటన చేశారు. ముందుగా జోన్-6 లో 87 వ వార్డు లో కార్పొరేటర్ బొండా జగన్నాథంతో కలిసి ఎన్టీఆర్ కాలనీ వద్ద ప్రధాన గెడ్డ లో పూడికతీత పనులను గమనించి పారిశుధ్య కార్మికుల తో పూడికతీత పనులు ఎందుకు చేయిస్తున్నారని ఆరా తీస్తూ... కాంట్రాక్టర్ వర్కర్లతో పని చేయించకపోవడంపై కాంట్రాక్టర్ పై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడు గుడులు వద్ద వాసవి హాస్పిటల్ ప్రాంతంలో ప్రధాన గెడ్డ పూడిక తీత పనులను పరిశీలించి ఇరువైపులా కుప్పలుగా ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించాలని, అనంతరం ఎం వి వి-ఎం కె పార్క్ అపార్ట్మెంట్ నుండి వస్తున్న మురుగునీరు కాలువలోనికి నేరుగా వస్తున్నందున వాటికి ప్రత్యామ్నాయ ఏర్పాటును వారు చేసుకోవాలని, మురుగు నీటిని కాలువలోనికి విడుదల చేయవద్దని నోటీసులు జారీచేయాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్ కు మేయర్ ఆదేశించారు. అదే కాలువపై అనధికార బడ్డీలను వెంటనే తొలగించాలని ఏసీపీ వెంకట్రావుకు ఆదేశించారు. అనంతరం 88 వ వార్డులో కార్పొరేటర్ మొల్లి ముత్యాలు తో కలిసి దువ్వాడ సెక్టర్ 1 సంధ్యా నగర్ ప్రవేశ ద్వారం వద్ద, సంపత్ వినాయక నగర్ వద్ద ప్రధాన గెడ్డలలో పూడిక తీతలను పరిశీలించారు. సంధ్యా నగర్ రోడ్డుపై కల్వర్టు చిన్నదిగా ఉన్నందున వాహనాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావుకు ఆదేశించారు. ప్రధాన కాలువలలో, గెడ్డలలో పూడికతీత పనులను నిత్యం పర్యవేక్షిస్తూ మూడు రోజుల్లో పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ బి ఆర్ఎస్ శేషాద్రి కు మేయర్ ఆదేశించారు. జోన్ 3 లో 18 వ వార్డులో కార్పొరేటర్ గొలగాని మంగవేణి తో కలిసి అప్పుఘర్ ఎదురుగా ఉన్న నివాసిత కాలనీలో కాలువలు, రోడ్లు పరిశుభ్రతను పరిశీలించారు. కైలాసగిరి రోప్ వే ఎదురుగా బీచ్ లో నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు అధికంగా ఎందుకున్నాయని ప్రశ్నిస్తూ వాటిని వెంటనే తొలగించాలని, ఇతర వాహనాలు రాకుండా, నిర్మాణ వ్యర్థాలు పడవేయకుండా బీచ్ ప్రవేశ ద్వారానికి ఒక పటిష్టమైన గేట్ ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణరాజుకు మేయర్ ఆదేశించారు. అనంతరం 19 వార్డులో నొల్లి నూకరత్నతో కలిసి లాసెన్స్ బే కాలనీ రోడ్ నందు ప్రధాన గెడ్డ లో పూడికతీత పనులను పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ల కింద, స్లాబ్ ల కింద ఉన్న కాలువలలో వ్యర్థాలను, పూడికలను వెంటనే తొలగించాలని వర్షాలు పడినప్పుడు రోడ్లు జలమయం కాకుండా పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ కు, ప్రధాన వైద్యాధికారి కు , అలాగే మూడు రోజుల్లో కాలువలలో ,ప్రధాన గెడ్డలలో పుడికతీత పనులు పూర్తి అయ్యేలా నిరంతరం పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ కు మేయర్ ఆదేశించారు . ఈ పర్యటనలో మేయర్ మాట్లాడుతూ తన పదవీకాలంలో నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ విశాఖ నగర అభివృద్ధి ధ్యేయంగా నిత్యం కృషి చేస్తానని అందుకు అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ సహకరించాలని మేయర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస్ ప్రసాద్, అప్పారావు, గంగాధర్, ఎసిపి వెంకట్రావు, హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి కానుకను మంజూరు చేయండి



**సీతంపేట, జూన్ 2, మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఏలో ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై 32 వినతు లు పత్రాలను పీఓ కు వివరించారు అశోకవనం గ్రామానికి చెందిని పెద్దింటి భవాని పెళ్లికానుక మంజూరు చేయాలని పీఓ కు మొరపెట్టుకుందిచిన్నపొల్ల గ్రామానికి చెందిన గేదెల శ్రీలత తనకు కుట్టుమిషన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.జమ్మడుగూడ గ్రామానికి చెందిన సవర కళ్యాన్ దోనుబాయి రోడ్డు నుండి జమ్మడుగూడ వరకు రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.పూతికవలసలోని గూడెంగి కాలనీకి చెందిన ఊయక సుందరావు ఇంటింటికి కొలాయి ఇప్పించాలని వినతిపత్రం సమర్పిం చారు. సవర కురిడింగి గ్రామానికి చెందిన బొంతు జగన్ మామిడి మరియు జీడి మొక్కలు ఇప్పించాలని వినతి మాత్రం సమర్పించారు. కోడిస గ్రామానికి చెందిన హిమరక రవి 1బి అడంగల్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. పద్మాపురం గ్రామానికి చెందిన మనోసింగు డాలు ట్రాక్టర్ లోన్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.పనసలోవ గ్రామానికి చెందిన బెజ్జి కృష్ణారావు కొండపోడు పట్టా మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.కుసిమి గ్రామానికి చెందిన పాలక ఉమా నర్సింగ్ సీటు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.రేగులగూడ గ్రామానికి చెందిన సవర రామకృష్ణ భాషా విద్యా వాలంటీరుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.సన్నాయి కాలనీ గ్రామానికి చెందిన ఆరిక సీమోను జిపిఎస్ పాఠశాల తిరిగి ఓపెన్ చేసి ఒక ఉపాధ్యాయుని నియమించాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, ఏ టి డబ్ల్యూ ఓ మంగవేణి, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ కుమార్, వెలుగు ఏపీడి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 2, మేజర్ న్యూస్:** తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జీయమ్మవలస మండలం, ద్రాక్షని గ్రామస్తులు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీకి సోమవారం వినతిపత్రం సమర్పించారు. జియ్యమ్మవలస మండలానికి చెందిన ద్రాక్షిణి గ్రామస్తులు కొండచిలకం జంక్షన్ నుండి ద్రాక్షిణి గ్రామం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సోమవారం ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరికి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. గ్రామనికి రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వెళ్ళడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

## యోగాంధ్ర సందర్భంగా ముగ్గులు పోటీలు



**గరుగుబిల్లి, జూన్ 2, మేజర్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మం డల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ , వెలుగు ఆధ్వర్యంలో సోమ వారం మహిళలకు ముగ్గులు పోటీలను నిర్వహించారు. యో గాంధ్ర సంద ర్భంగా పలువురు మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి పలువురిని అభినందించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ డబ్బులు కంటే ఆరో గ్యం ముఖ్యం అని అన్నారు.యోగా అలవాటుగా మారాలన్నారు.ఐసి డిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు.యో గాంధ్ర కార్యక్రమం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను కనీసం అరగంట చేయడం వలన దానిపై శ్రద్ధ పెరిగి చక్కటి యోగాను చేసుకునే అవకా శం లభిస్తుందని పేర్కొన్నారు.యోగా ద్వారా వ్యక్తిత్వ వికాసము పెరుగు తుందని, ప్రతి కుటుంబంలో ఇది భాగం కావాలని తద్వారా సమాజం లో బలపడాలని ఏ పీ ఎం ఆకాంక్షిం చారు.ఈకార్యక్రమంలో వెలుగు సి సి లు చందాన తిరుపతిరావు,అంగ న్వాడి వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రాలో రంగవల్లుల పోటీలు



**పార్వతీపురం, జూన్ 2, మేజర్ న్యూస్ :** యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా సోమ వారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఐసీడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా:టి. కనక దుర్గ పర్య వేక్షణలో స్థానిక ఆర్ సి యం ప్రాం గణంలో మహిళలతో రంగవల్లి (ముగ్గుల పోటీలు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా సోమ వారం రంగవల్లుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సంస్కృతి సంప్రదాయాల పరి రక్ష ణకు ఇలాంటి పోటీలు ఎంతో ఉప యుక్తంగా ఉంటాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో శిశు గృహ, బాల సదనం, మహిళా శి శు సంక్షేమ శాఖ, వన్ స్టాప్ సెం టర్ మహిళలు, పలు శాఖల సి బ్బంది ఉత్సాహంగా పాల్గొ న్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



**సీతానగరం జూన్ 2 మేజర్ న్యూస్:** కౌలు రైతులందరికీ వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి .ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మి నాయుడు డిమాండ్ చేశారు సోమవారం తాసిల్దార్ జయ ప్రసన్నకుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు నియమ నిబంధనలు ప్రకారం ఇప్పటికీ గుర్తింపు కార్డులో ఇవ్వకపోవడం కౌలు రైతులకు రుణాలు మందు కావడం లేదని అందుచేత గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు మండలంలో సుమారుగా 4 వేల మంది వరకు కౌలు రైతులు ఉంటారని వారందరికీ కార్డులు అందజేయాలని వారందరికీ అన్నదాత సుఖీభవ వర్తించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని . కౌలు రైతులందరికీ సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బి అప్పారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆర్ ఈశ్వరరావు రైతు సంఘ నాయకులు ఎం రాఘవ. ఆర్ సత్యనారాయణ. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

### కలెక్టర్ శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, జూన్ 2, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలతలతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదిదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, పునఃపరిశీలన లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని. పాచిపెంట మండలం గొట్టూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఎం.పి.పి స్కూల్లో గత 5 సంవత్సరాలుగా త్రాగునీరు సదుపాయం లేక అక్కడ చదువుతున్న విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, స్కూల్లో 1హ్యాండ్ పంప్ ఉన్నప్పటికీ నీరు రావడంలేదని, ఎం.పి.పి స్కూల్ కి త్రాగునీరు సదుపాయం కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని డి. ఆనంద కుమారి వినతి పత్రం సమర్పించారు.వీరఘట్టం మండలం సవర గదభవలస గ్రామానికి పి.ఎం జన్మన్ హౌసింగ్ స్కీం ద్వారా 12 ఇల్లులు మంజూరయ్యాయని, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు క్లియరెన్స్ ఇచ్చి ఉన్నారని, జిల్లా కలెక్టర్ పార్వతీపురం వారు కూడా ఇళ్ళు నిర్మించుకోవడానికి అనుమతి మంజూరు చేయవలసిందిగా కోరుతూ పి.అబ్రం దరఖాస్తు చేశారు. పార్వతీపురం మండలం గదబ వలస గ్రామానికి చెందిన కె.జగన్నాథం జీవన ఉపాధి కోసం ట్రాక్టర్ కొనడానికి ప్రభుత్వం నుండి రుణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మక్కువ మండలం లోవారు ఖండి గ్రామానికి చెందిన ఎస్.బలరాం సర్వేనెంబర్ 134-7లో 5-10 సెంట్లు భూమికి 1బి పాస్ బుక్ అడంగల్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, డ్వామా పిడి కె. రామచంద్ర రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, ఉద్యానవన శాఖ అధికారి బి.శ్యామల, పశు సంవర్ధక శాఖఅధికారి డా.ఎస్.మన్మధరావు, డి.ఆర్.డి. ఏ. పి డి ఎమ్. సుధా రాణి, ఐసీడీఎస్ పిడి డా.టి.కనక దుర్గ డిఎంహెచ్ఒ డా. ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తులసిరామినాయుడువలస పరిసరాల్లో ఏనుగులు సంచారం



**గరుగుబిల్లి, జూన్ 2, మేజర్ న్యూస్:** మండలంలోని మరుపెంట పంచా యతీ పరిధిలోని తులసిరామి నాయుడువలస గ్రామ సమీపంలో సోమవారం ఏనుగులు సంచరిస్తుం డడంతో పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కొమరాడ ,జియ్యమవలస, మండ లాల్లో సంచరించిన ఏనుగులు గుంపు మండల పరిధిలోని సుంకి తదితర గ్రామాల్లోకి ప్రవేశించాయి. అయితే ఏనుగులు గుంపు గడిచిన రెండు రోజుల క్రితం గొట్టివలస గ్రామ సమీపంలోకి వచ్చిన కరిరాజులు ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న తోట ల్లో తిష్ట వేశాయి. పార్వతీపురం గరుగుబిల్లి ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న తోటల్లో తిష్ట వేసిన ఏనుగులు ప్రస్తుతం తులసి రామి నాయుడువలస గ్రామ సమీ పంలో సంచరిస్తున్నాయి. ఏనుగులు సంచరిస్తుండడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రధాన రహదారిపై పక్కనే ఏనుగులు సంచరిస్తుండడంతో వాహన చోద కులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఈప్రాంతం నుండి ఏనుగులు తరలించేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## యోగాంధ్రతో సంపూర్ణ ఆరోగ్యం



**సీతంపేట జూన్ 2 మేజర్ న్యూస్:** యోగాతోనే (సంపూర్ణ ఆరోగ్యం) స్వర్ణారోగ్యం సాధ్యమని ఏపీఓ చిన్నబాబు, డిడి అన్న దొర లు పిలుపు నిచ్చారు. సోమవారం ఎన్ టి ఆర్ అడ్వంచర్ పార్క్ ప్రాంతంలోపీఓ. యస్వంత్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు యోగా ఆంధ్ర నిర్వహించారు.ఏపీఓ చిన్న బాబు, డిడి అన్నదొర, ఎంపిడిఓ బిబి మిత్రా, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ రామాదేవి, డి ఈ ఈ సింహాచలం, ఎస్ ఐ అమ్మన్న దొర, స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానంద్, పంచాయతీ కార్యదర్శి బి రామకృష్ణ, వెలుగు, హెల్త్, ఎన్ ఆర్ ఈ జి ఎస్, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని యోగాంధ్ర ను విజయ వంతం చేశారు నియమించాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, ఏ టి డబ్ల్యు ఓ మంగవేణి, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఒ కుమార్, వెలుగు ఏపీడి, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో యోగాంధ్రాలో రంగవల్లుల పోటీలు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 2, మేజర్ న్యూస్:** యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎన్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఐ సి డి ఎస్ కార్యాలయం ప్రాంగణంలో మహిళలతో రంగవల్లి (ముగ్గుల పోటీలు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంపీడీవో సాల్మన్ రాజు, సిడిపిఓ రాజ్యలక్ష్మి లు మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగవల్లుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు, యువత పోటాపోటీగా ఈ రంగవల్లులలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, ఈశ్వరమ్మ, దౌలత్ ఫున్నీసా, రేవతి, నిర్మల, పలు శాఖల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఎన్ఎంయుఏ సభ్యులు



**పాలకొండ, జూన్ 2, మేజర్ న్యూస్:** ఏపీ పి టి డి సాలూరు డిపో ఎన్ఎంయుఏ కార్యదర్శి సిహెచ్ శేఖర్ అక్రమ సస్పెన్షన్ను నిరసనగా పాలకొండ డిపో ఎన్ఎంయుఏ సభ్యులు మొదటి రోజు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. యాజమాన్యం ఎన్ఎంయు అసోసియేషన్ నాయ కులను ఇబ్బంది పెట్టే లక్ష్యంగా వ్యవహరిస్తుందని పాలకొండ డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎస్టి రావు. వావిలపల్లి రాజేష్ ఆరోపించారు యాజమాన్యం అనుసరిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలు ఎన్ఎంయు ఎప్పటికప్పుడు ఎండగడుతున్నది అనే విషయాన్ని ఈ కార్యక్రమంలో తెలియజేశారు ఇప్పటికైనా ఈ అక్రమ సస్పెన్షన్ను రద్దుచేసి తక్షణమే తనని విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీసీ నాయుడు. కె.వి ప్రసాద్. యు వి లక్ష్మి. ఎం వి నాయుడు. మన్యం జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 4న వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 2, మేజర్ న్యూస్:** వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 4న కురుపాం నియోజకవర్గం కేంద్రంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీ వాణి, వైసిపి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న వెన్ను పోటు దినం కార్యక్రమంను విజయవంతం చేయాలనీ ఎంపీపీ కే.దీనమయ్య, జడ్పీటీసీ ఎం.రాధిక పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ పగ్గాలు చేపట్టాక ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయకపోవడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలకు ఎన్నికల ముందు పలు రకాల హామీలు ఇచ్చి నేడు వాటిని వదిలేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన అరాచకాలు, అన్యాయాలపై వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేరకు వైసిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని పిలుపునిచ్చారు. అనంతరం వెన్నుపోటు దినం కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరంలో పలు పోటీలు



**పాలకొండ, జూన్ 2, మేజర్ న్యూస్:** శాఖా గ్రంథాలయం పాలకొండ లో వేసవి శిబిరంలో భాగంగా 36 వ రోజు రిటైర్డ్ టీచర్ గొన్నాబత్తుల దుర్గా రావు పిల్లలకు స్వాతంత్ర సమరయోధుల కొందరి జీవిత చరిత్రల గురించి పిల్లలకు చెప్పడం జరిగింది.రేపటి రోజున వేసవి శిబిరంలో భాగంగా చివరి 3 రోజుల ముందుగా వివిధ పోటీలు పెట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా జూన్ 03 వ తేది స్వర్ణ ఆంధ్ర - 2047 అనే అంశంపై చిత్ర లేఖనం పోటీ పెట్టడం జరుగుతుంది. విజేతలకు చివరి రోజు తేది జూన్ 6 వ తేది న బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. ఈ పోటీలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 10 గం లకు గ్రంథాలయం ప్రాంగణం లో చిత్ర లేఖనం పోటీ లో పాల్గొనవచ్చు.పోటీల లో పాల్గొనదలచిన వారు చార్ట్ మరియు రంగులు తెచ్చుకోవాలి. ఈ కార్య క్రమంలో ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు

# కలిసి పని చేద్దాం: కలెక్టర్



**పార్వతీపురం, జూన్ 2, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ కోరారు. జూన్ 5న అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణా మండలి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్ లో క్లాత్ బాగ్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించటానికి ప్రతీ ఒక్కరు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి, జీవులకు చాలా హానికరమైనదని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తొలగించడానికి అందరం కలిసి పని చేయాలన్నారు. ప్లాస్టిక్ రక్కసి నుండి పార్వతీపురం మన్యం జిల్లాకు సంపూర్ణంగా విముక్తి కలిగిద్దామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రకృతికి హాని కలుగుతుందని అన్నారు. పశువులు, పక్షులు, జలచరాలు ప్లాస్టిక్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చూస్తున్నామని, ప్లాస్టిక్ వాడకం నుండి ఎంత దూరంగా ఉంటే మన ఆరోగ్యాలకు అంత మంచిదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ ఉన్న ప్రదేశంలో మొక్కలు మొలకెత్తవని తెలిపారు. భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాల కోసం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5వ తేదీన వనం మనం కార్యక్రమంను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఐదు లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మండల ప్రత్యేక అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో గురువారం పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్ కరుణ శ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలపరుద్దాం: చిన్నారావు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 2, మేజర్ న్యూస్:** దేశ సమగ్రతకు సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని బలపరచండి, సర్వసత్తాక ప్రభుత్వం ఏర్పాటుకు దోహద పడండి అంటూ ప్రజల మధ్యకు వెళ్లనున్నట్లు కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అద్దాకుల చిన్నారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన నియోజకవర్గ కేంద్రం కురుపంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల పెద్దలు ఆదేశానుసారం ఇటీవల అహ్మదాబాద్ లో ఏఐసిసి విస్తృత సమావేశంలో తీసుకున్న ప్రణాళికల మేరకు ఆంధ్రప్రదేశ్లో సైతం పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకుల సూచనలను అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అడుగులు వేస్తోందని, ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో పార్టీ పటిష్టత కొరకు నియోజకవర్గం, మండలం, గ్రామ, బూతు స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బావసారూప్యాం గల వ్యక్తులకు ఇతరత్రా పార్టీల నుంచి వచ్చే నాయకులకు కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని, భవిష్యత్తులో ప్రాథమిక క్రమంలో కాంగ్రెస్ పార్టీలోనూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోను పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇదే అదునుగా భావించి తమతో కలిసి పనిచేయుటకు ఆసక్తితో ముందుకు రావాల్సిందిగా చిన్నారావు పిలుపునిచ్చారు.

## ఎఫ్ఆర్ఎస్‌తో ఇబ్బందులు..



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 2 (మేజర్ న్యూస్):** గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాల్లో ఫెయిషల్ రికగ్నిషన్ సిస్టమ్ అటెండన్స్ తప్పనిసరిగా అని పెడితే (ఎఫ్ ఆర్ ఎస్)తో ఇబ్బందులు తప్పవని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, గిరిజన కళాశాల వసతి గృహాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, వాచ్ మాన్ తప్ప ఇతర సిబ్బంది లేరని, వారం లో ఒక రోజు బుధవారం వారాంతపుశెలవు రోజు హాజరు ఎవరు వేస్తారని ప్రశ్నించారు. అసలు వర్కర్లు కుక్, కమాటి, పోస్టులు భర్తీ చేయకుండా, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా"డైట్"చార్జీలు పెంచకుండా ముఖ ఆధారిత హాజరు లేకపోతే కుదరదు అని చెప్పడం సరైంది కాదని అన్నారు. అలాగే కళాశాల వసతి గృహం, విద్యార్థులు చదివే కాలేజీలు వేరు వేరు ప్రదేశాల్లో ఉండటం వల్ల ఎఫ్ ఆర్ ఎస్ వేయటానికి కష్టమని వివరించారు. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా ఈ నిబంధనలు ఆపాలని, సరిపడా సిబ్బందిని నియమించి అమలు చేయాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలలు మారుముల గిరిజన ప్రాంతంలో ఉండటం వలన నెట్ వర్క్ సరిగ్గా లేని పరిస్థితి ఉందని వివరించారు. అలాగే గుమ్మ లక్ష్మి పురం, సాలూరు లోని గిరిజన గర్భిణీ స్త్రీ వసతి గృహ సిబ్బందికి పెండింగ్ జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం పార్వతీపురం ఐ టీ డి ఏ పి ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## దిన చర్యలో యోగా ఒక భాగం కావాలి




**నెల్లిమర్ల, జూన్ 2, మేజర్ న్యూస్:** మన దినచర్యలో యోగా ఒక భాగమైతే ఆరోగ్యవంతమైన జీవితం గడపొచ్చని ఎంపీడీఓ సుదర్శనం, తహశీల్దార్ సుదర్శనరావు అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా రామతీర్థంలో సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగాశనాలు వేశారు. వారు మాట్లాడుతూ యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శంకర్ జగన్నాథం, ఎపిఎం సురేష్, ఎపీఓ రామారావు, సీడీపీఓ అనంత లక్ష్మి, సతివాడ పిహెచ్ సి వైద్యులు అనిల్ కుమార్, ఆశలు, అంగన్వాడీలు పాల్గొన్నారు..

## జేఈఈ అడ్వాన్స్‌లో 84వ ర్యాంకు సాధించిన జాగాన



**రామభద్రపురం, జూన్ 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆరికతోట గ్రామానికి చెందిన జాగాన యోగేశ్వర్ జేఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో ఆలిండియాలో 284వ ర్యాంకు సాధించాడు అలాగే ఓబీసీలో కేటగిరిలో 40వ ర్యాంకు సొంతం చేసుకున్నాడు. గతంలో జేఈఈ మెయిన్స్లో ఆలిండియా 853వ ర్యాంకు, ఓబీసీలో 135వ ర్యాంకు అలాగే ఇటీవల తెలంగాణా ఎం సెట్ ఫలితాల్లో 79వ ర్యాంకు సాధించాడు. బాలుడు తండ్రి సాలూరు సత్యసాయి జూనియర్ కాలేజీలో లెక్చరర్గా, తల్లి ఎర్రయ్యమ్మ ఒక ప్రైవేటు స్కూల్లో పనిచేస్తున్నారు. ముంబై ఐఐటీలో కంప్యూటర్ ఇంజనీర్ చేరి సివిల్స్ సాధించాలన్నది తన ఆశయమని యోగేశ్వర్ తెలిపాడు.

## పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ జగన్మోహన్



**పార్వతీపురం, జూన్ 2, మేజర్ న్యూస్ :** ఆర్.బిఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా అందుబాటులో ఉన్న అనాథలకు నిత్యావసర,వస్తు రూపంలో చేసే దానం కొంతలో కొంత ఆదుకుంటుందని సదుద్దేశంతో పార్వతీపురం మున్సిపల్ కొత్తవలస శివారున గల ఆశాజ్యోతి ఆశ్రమంలో గల 34 మంది అనాథ బాలురకు స్టీల్ వాటర్ బాటిల్లు, రిఫండ్ ఆయిల్, కందిపప్పు, నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు.అక్కడ చిన్నారులకు పంచి పెట్టి వారితో కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అనాథలకు,పేదలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం అక్కడి పిల్లలకు ఆరోగ్య పరిశీలన చేసి తగు సూచనలు చేసారు. ఀ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జి ఎస్.లలిత, ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది సన్యాసిరావు,సత్తిబాబు పాల్గొన్నారు.

## పార్వతీపురం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**పార్వతీపురం, జూన్ 2, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్వతీపురం ఏఎస్పీ శ్రీమతి అంకిత సురాన, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 04 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో 78వ ర్యాంకు సాధించిన చాణిక్య



**గరుగుబిల్లి, జూన్ 2, మేజర్ న్యూస్:** జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో మండల పరిధిలోని గొట్టివలస గ్రామానికి చెందిన బోను చాణిక్య ఓబిసి కేటగిరీలో 78వ ర్యాంకు సాధించారు. ఐఐటి బీటెక్ ఇంటి గ్రేటెడ్ కోర్సులకు సంబంధించి ప్రవేశాల నిమిత్తం గత నెల 18వ తేదీన జేఈఈ అడ్వాన్స్ పరీక్షను నిర్వహించారు.ఈమేరకు జేఈఈ అడ్వాన్స్ లో గొట్టివలస గ్రామానికి చెందిన బోను శంకర్రావు కుమారుడు బోను చాణిక్య ఓబీసీ కేటగిరిలో 78వ ర్యాంకు సాధించడం జరిగింది. బోను చాణిక్య ఓబీసీ కేటగిరీలో 78వ ర్యాంకు సాధించడం పట్ల గొట్టివలస గ్రామానికి చెందిన బోను తిరుపతిరావు,బోను రామకృష్ణ, రావివలస గ్రామానికి చెందిన గుంట్రెడ్డి రాంబాబు,తదితరులు అభినందించారు.

## 4న వెన్నుపోటు దినంగా ప్రకటించిన వైసీపీ



**పాలకొండ, జూన్ 2, మేజర్ న్యూస్:** ఈనెల నాలుగవ తేదీకి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అయింది కానీ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు అనేవి ఏవి కూడా ప్రజలకు నెరవేర్చలేదు కాబట్టి ఈ.నెల 4 వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వై కాపా పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధరావు తెలిపారు. దీనికి నిరసనగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేనందుకు నిరసనగా ఈనెల నాలుగో తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు కార్గిల్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయమునకు ర్యాలీగా వెళ్లి వారికి వినతిపత్రం ఇవ్వడానికి నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు స్థానిక శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ బాబు, మరియు పాలకొండ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు విశ్వాస రాయి కళావతి,పాలకొండ పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలమల మన్మధరావు, పాలకొండ పట్టణ కౌన్సిలర్లకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులకు మరియు నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఇవ్వాల్సింది కొండంత - ఇచ్చింది గోరంత: మువ్వల



**బొబ్బిలి, జూన్ 2, మేజర్ న్యూస్:** రాష్ట్ర విభజన జరిగి సరిగ్గా11 సంవత్సరాలు అయింది. రాష్ట్ర విభజన సందర్భంగా నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్ కు మూడు వరాలు ఇచ్చింది. ప్రత్యేక హెూదా,2 ప్రత్యేక ప్యాకేజీ. విభజన చట్టంలోని వివిధ సెక్షన్ల కింద, షెడ్యూల్ కింద 5 లక్షల కోట్ల రూపాయల మేరకు కేంద్రం రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేయడం ఈ మూడు వరాలు అమలై ఉంటే ఈపాటికి సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి ఉండేదని బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ మరియు జిల్లా అధికార ప్రతినిధి మువ్వల శ్రీనివాసరావు అన్నారు . రాష్ట్ర విభజన అనంతరం కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైకాపా అధికారంలోకి రావడంతో అమలకు నోచుకోలేదని, విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్రప్రదేశ్కు ఇవ్వాల్సింది కొండంత కానీ ఇచ్చింది మాత్రం గోరంతని ప్రస్తుతం టిడిపి పై ఆధారపడి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మనుగడ సాగిస్తూ ఉంది కనీసం ఇప్పుడైనా చట్టప్రకారం కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన వాటిని సాధించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తా ఉంది.

## లేబరు కోర్టు తీర్పు మేరకు కార్మికులకు గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలి



**నెల్లిమర్ల, జూన్ 2, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల జూట్ మిల్ రిటైర్డు కార్మికులకు లేబరు కోర్టు తీర్పు మేరకు యాజమాన్యం గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలని బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నెల్లిమర్ల తహశీల్దార్ సుదర్శన రావుకి సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావుతో కలిసి సోమవారం వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ 13 మంది కార్మికులకు తక్షణ గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలని ఎడాదిన్నర కిందటే లేబరు కోర్టు తీర్పు ఇచ్చినా యాజమాన్యం చెల్లింపులు చేయకుండా తాత్సారం చేస్తోందని చెప్పారు. దీనిపై కార్మికులు రెండు సార్లు కలెక్టర్ గ్రీవెన్స్ కి వెళ్లినా ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. మండల మేజిస్ట్రేట్ గా లేబరు కోర్టు ఆదేశాలు పాటించని మిల్లు యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ మిల్లు యాజమాన్యాన్ని శనివారం పిలుపించి వివరణ కోరుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సురాల సూర్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరు పేదలకు పథకాలు అందించాలి.. పూర్తి స్థాయిలో సూపర్ సిక్స్ అమలు చేయాలి: ఆనందరావు



**రామభద్రపురం, జూన్ 2, మేజర్. న్యూస్:** అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి అలమండ ఆనందరావు డిమాండ్ చేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్నా సూపర్సిక్స్ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా గడువు పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. అలాగే ఇళ్ల స్థలాలు మంజూరులో కూడా ఈ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ = లు ఏవి అమలు చేయకుండా పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని, ఇళ్ల స్థలాపై ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు మంజూరు చేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చూడాలని, లేకపోతే పేద ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే ఆపరేషన్ కగార్లో భాగంగా కేంద్రంలో ఉన్న ప్రభుత్వం దేశ ప్రజలతో ఆట్లాడుకుంటోందని విమర్శించారు. కగార్ ఒక బూటకమని, ప్రధానమంత్రి నరేంద్రమోడీని దేశ ప్రజలు నమ్మే రోజులు పోయాయని, ఇప్పటికైనా డ్రామాలకు తెరదించాలని సూచించారు. త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధిపొందడానికే కేంద్రప్రభుత్వం ఇటువంటి కుయుక్తులు పొందుతోందని ఆరోపించారు. దేశ రక్షణ విషయంలో ప్రజలంతా మోడీ వెంటే ఉన్నారని అయితే ప్రజలకు ఇబ్బంది కలగకుండా పాలన చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ కార్యకర్తలు అలమండ ఆమోష్, రాజు, సింహాచలం, చిన్నా పాల్గొన్నారు.

## సైబరు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ తారకేశ్వరరావు



**బాడంగి, జూన్ 2, మేజర్ న్యూస్:** సైబరు మోసాలకు ప్రజలు అవగాహన లేకుండా బలవుతున్నారని, ఎవరూ అటువంటి మోసగాళ్ల మాటలకు లోనవ్వకూడదని బాడంగి ఎస్ఐ జె. తారకేశ్వరరావు హెచ్చరించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పాస్వర్డులు వంటి వివరాలు ఎప్పుడూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. మోసగాళ్లు ఆరోగ్య బీమా క్లైమ్స్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిపారు. క్లైమ్ చేయని పాలసీదారులను లక్ష్యంగా చేసుకుని, వారి వివరాలతో నకిలీ క్లైమ్స్ చేసి బీమా సంస్థల నుంచి డబ్బులు తీసుకుంటున్నారని అన్నారు. దీని వల్ల పాలసీదారులకు అవసర సమయంలో సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి మోసాలకు లోనవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద లింకులు, యాప్లు క్లిక్ చేయకూడదని, ఫోన్లో వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. సైబరు మోసానికి గురైనవారు సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1980 లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.

## కొత్తూరులో అర్ధాంతరంగా నిలిచిన గోశాల పనులు



**గరుగుబిల్లి, జూన్ 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొత్తూరు గ్రామం లో నిధులు మంజూరు కాక పోవడం తో గోశాల నిర్మాణం పనులు అర్ధాం తరంగా నిలిచి పోయాయి. 2014 - 2019 మధ్య కాలంలో అప్పటి ప్రభుత్వం పశువులకు గోశాలలు మంజూరు చేశారు. గోశాలలు మం జూరు చేయడంతో పనులు ప్రారం భించడం జరిగిందని మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు, గ్రామ పంచాయితీ సర్పంచ్ ద్వారపురెడ్డి రజనిలు తెలిపారు. ఈమేరకు గోశాల నిర్మాణం నిమిత్తం 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో పనులు ప్రారంభించిన సమయంలో కొంత మేర నిధులు మంజూరు చేయడం జరిగిందని అయితే పనులు ప్రారం భించిన అనంతరం విడత విడత లుగా వేయవలసిన నిధులు విడు దల చేయకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలుపుదల చేయాల్సి వచ్చిందని సర్పంచ్ ద్వారపురెడ్డి రజనితో పాటు మాజీ ఎంపీపీ ద్వార పురెడ్డి ధనంజయరావులు తెలిపా రు. ఈవిషయం పలుమార్లు అధికా రులకు తెలియజేసినప్పటికీ పట్టిం చుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం గోశాలల నిర్మాణంకు నిధు లు మంజూరు చేయడం జరుగుతుందని అయితే పాత గోశాల విషయం లో ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవడంతో పాడి పశువులు ఉన్న తాము ఇబ్బందులకు గురవుతున్నామని తెలియజేశారు. ప్రభు త్వం అప్పట్లో గోశాలలు నిర్మాణం పనులు ప్రారంభించిన వాటికి నిధు లు మంజూరు చేస్తే పూర్తి చేయను న్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించు కుని అసపూర్తిగా నిలిచిన గోశాల పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

## యోగాంధ్ర సందర్భంగా ముగ్గులు పోటీలు



**సీతానగరంరం, జూన్ 2, మేజర్ న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ , వెలుగు ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గులు పోటీలను నిర్వహించారు. యోగాంధ్ర సంద ర్భంగా పలువురు మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం ఎల్ ఎన్ ప్రసాద్ పలువురిని అభినందించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ డబ్బులు కంటే ఆరో గ్యం ముఖ్యం అని .యోగా అలవాటుగా మారాలన్నారు వెలుగు ఏపీఎం శ్రీరాములు మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. యో గాంధ్ర కార్యక్రమం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను కనీసం అరగంట చేయడం వలన దానిపై శ్రద్ధ పెరిగి చక్కటి యోగాను చేసుకునే అవకా శం లభిస్తుందని పేర్కొన్నారు. యోగా ద్వారా వ్యక్తిత్వ వికాసము పెరుగు తుందని, ప్రతి కుటుంబంలో ఇది భాగం కావాలని తద్వారా సమాజం లో బలపడాలని ఆకాంక్షిం చారు. ఈకార్యక్రమంలో వెలుగు సి సి లు ,అంగ న్వాడి వర్కర్లు, అంగన్వాడి సూపర్వైజర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సూర్య ఎఫెక్ట్

## అధికారులు నిర్లక్ష్యంతో సంక్షేమ పథకాలకు తూట్లు వార్తకు స్పందన

### గిరిజనుల సమస్యను పరిష్కరించిన వీఆర్వో



**బాడంగి, జూన్ 2, మేజర్ న్యూస్:** సూర్య నేటి దినపత్రికలో సోమవారం ఉదయం వచ్చిన వార్తకు వెంటనే స్పందించి డొంకినవలస సచివాలయంలో వీఆర్వో ఉదయం నుంచి తన విధులను నిర్వహించారు ఎరుకల పాకలు గ్రామానికి చెందిన గిరిజనులు యొక్క కొత్త రేషన్ కార్డులు ఆన్లైన్లో దరఖాస్తులు తదితర సమస్యలను పనులను పూర్తి చేశారు వీఆర్వో ఉదయం నుంచి విధులను సక్రమంగా నిర్వహించడం పట్ల గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు సంతృప్తి వ్యక్తం చేశారు అధికారులు ఎప్పటి పనులను అప్పుడు పూర్తి చేస్తే లబ్ధిదారులందరికీ ప్రయోజనం చేకూర్తుందని తద్వారా ప్రభుత్వం యొక్క లక్ష్యాలు పూర్తి అవుతాయి అని ఆయన అన్నారు తద్వారా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరింత ఉత్సాహవంతంగా పనిచేసి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ చంద్ర సతీమణి అనూష





**పార్వతీపురం, జూన్ 02, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం తాళ్ల బురిడి గ్రామంలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించి రెండు పూరిళ్లు దగ్ధమైనాయి. ఈ సమాచారం తెలుసుకున్న పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సతీమణి బోనెల అనూష ఘటనాస్థలికి చేరుకొని బాధితులను పరామర్శించారు. ఓ శుభకార్యం నిమిత్తం ప్రయాణమై వెళ్తున్న అనూషకు తాళ్లబురిడి గ్రామంలో అగ్నిప్రమాద ఘటన గురించి తెలిసింది. ఆ వెంటనే స్పందించిన అనూష మార్గంలోనే ప్రమాద స్థలానికి వెళ్లి బాధితులతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులను పేరుపేరునా పలకరించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను, జరిగిన నష్టం వివరాలను తెలుసుకున్నారు. ఈ ఘటనను ఎమ్మెల్యే విజయచంద్ర దృష్టికి తీసుకెళ్లి సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు హర్షం వెలిబుచ్చారు. అనూష మానవతా దృక్పథాన్ని నిరాడంబరతను వారు ప్రశంసించారు.

## శ్రీశిరిడిసాయిబాబా ఆలయంలో విశేష రుద్రాభిషేకం



**గరుగుబిల్లి, జూన్ 2, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీశిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వ హిస్తున్న 23వ వార్షికోత్సవములో భాగంగా సోమవారం విశేష రుద్రాభిషేకం కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకరహారతి, పాలాభిషేకం తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించారు. విఘ్నేశ్వ రపూజ, శ్రీసాయి అష్టోత్తర శత నామావళి పూజా కార్యక్రమం అనంతరం విశేష రుద్రాభిషేకం కార్యక్రమమును ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. విశేష రుద్రాభిషేకం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భముగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ డంతో పాటు 19వఅఖండ సాయి నామ సప్తాహం సందర్భంగా వారం రోజులు పాటు ఓంసాయి శ్రీసాయి జయజయ సాయి నామ సంకీర్తనను విజయవాడ నుంచి వచ్చిన ప్రత్యేక భజన బృందంతో పాటు భక్తులు ఆలపిస్తు న్నారు. అదేవిధంగా రెండు మూడు, నాలుగువ తేదీలలో వార్షి కోత్సవ పూజలుతో పాటు సాంస్కృ తిక కార్యక్రమాలతో సాయి భిక్షా యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నా రు. 5వ తేదీన ఉదయం 7 గంటల నుండి శ్రీస్వామివారి మూలవిరాట్ కు క్షీరాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలుతోపాటు మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరిం చాలని కోరారు.

## వైభవంగా కామాక్షి అమ్మవారి వార్షికోత్సవం





**విజయనగరం టౌన్, జూన్ 2, మేజర్ న్యూస్:** జ్యేష్ఠ శుద్ధ సప్తమి సందర్బంగా మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం బొండాడ వీధిలో వేంచేసి యున్న కామాక్షి అమ్మవారి ఆలయ వార్షికోత్సవములలో మూడవరోజు మూలవిరాట్ విగ్రహంనకు ఉదయం 5 గంటలకు 108 అష్టోత్తర కలశాలతో జల, పంచామృతాభిషేకములు నిర్వహించారు. ఆనంతరం అమ్మవారిని పట్టు వస్త్రంలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. 10 గంటల నుండి 108 మంది సువాసినిలచే కుంకుమ పూజలు, అర్చన నిర్వహించారు. అమ్మవారికి 108 చీరలతో అలంకరించారు. సాయంత్రం 4 గంటలకు కామాక్షి సమేత ఏకాంబేశ్వరస్వామి వారికి కన్నుల పండువగా కళ్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షులు నాగుమల్లి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు అప్పలబత్తుల సోమరాజు, కార్యదర్శి కందికుప్ప శేఖర్, వైస్ చైర్మన్ కాకినాడ రవి, సహాయ కార్యదర్శి కోసూరు మోహన్, కోశాధికారి ర్యాలి గౌతమ్ రావు, కందికుప్ప చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన బంతులతో సామాజిక వనాలు పెంపు: వీఎంఆర్డీఏ ఛైర్మన్



**విశాఖపట్నం, జూన్ 2 మేజర్ న్యూస్:** విత్తనబం తులతో సామాజిక వనాలు పెంచడం అవసరం అని విఎంఆర్ డిఎ చైర్మన్ ఎం వి. ప్రణవ్ గోపాల్ అన్నారు. సోమవారం ఉదయం విఎంఆర్ డిఎ, సిఫా, గ్రీన్ అంబాసిడర్స్, ఎస్ ఆర్ యు -జివిఎంసి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ ల నేతృత్వంలో 20 వేల విత్తన బంతులు చల్లిన అనంతరం ఆయన మాట్లాడారు. విత్తన బంతు లతో సామాజిక వనాలు పెంచడం అవసరం అన్నారు. ఔషధ గుణాలు ఉన్న, పక్షులు గూళ్ళు పెట్టుకునే, పక్షులకు ఇతర జీవులకు ఆహారాన్ని ఇచ్చే చెట్ల విత్తనాలతో విత్తన బంతులు తయారు చేయించడం అవసరం అని వివరించారు. పది వేల సంవత్సరాల క్రితం వ్యవసాయం చేయడం ప్రారంభించిన కాలం లో విత్తన బంతులు తయారు చేసి తమకు అవసరమైన చోట వనాలు పెంచారని, ఆ విధానాన్ని మన కైలాస గిరి మీద కూడా అనుసరించామన్నారు. మన దేశీయ విత్తనాలను పరిరక్షించడం ఆనంద దాయకం అన్నారు. మెట్రో పాలిటిన్ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయాలి. అడవులు జీవరాశికి ఊపిరితిత్తుల వలే పని చేస్తాయి. కాబట్టి అడవులు కాపాడే బాధ్యత మనది. దేశీయ ఆవు పేడ, ఒండ్రు మట్టి, బూడిద దేశీయ అడవి జాతి, ఔషధ గుణాలు కలిగిన, పక్షులు గూళ్ళు పెట్టుకునే, పశుపక్ష్యాదులకు ఆహారాన్ని ఇచ్చే చెట్లు విత్తనాలు తో ఈ విత్తన బంతులు తయారు చేయడం జరిగిందిన్నారు. సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ విత్తన బంతులు విషయానికి వస్తె సిరిమాను, అడ్డాకు, బుస, మద్రి, రావి, జువ్వి, నేరేడు, మారేడు, కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ, పొగడ, దేవకాంచన, ఇండియన్ చెర్రీ, పొన్న, కుంకుడు, అంకుడు, కొడిస్సి, మామిడి, వేప, గచ్చ, రేగు, సీమచింత, గుగ్గిలం, కోయిల్, కానుగ, వెదురు, బిల్, చింత, పనస విత్తనాలు వినియోగించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పివి ముకుంద రావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎస్ ఆర్ యు - జివిఎంసి ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, విఎంఆర్డిఏ అధికారిని సుజాత శివాని, కైలాసగిరి హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె వి రత్నం, గ్రీన్ వాలంటీర్ ఐ కృష్ణకుమారి, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రతినిధి మంగరాజు, గ్రీన్ అంబాసిడర్స్ సంస్థ ప్రతినిధులు పుష్ప, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 4న వెన్ను పోటు దినం విజయవంతం చేద్దాం: అలజంగి



**సీతానగరం జూన్ 2 మేజర్ న్యూస్:** వైసిపి నాయకులు కార్యకర్తలు కలిసి పార్వతిపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం నియోజకవర్గ కేంద్రంలో గల వైయస్సార్ విగ్రహం నుండి ప్రారంభమై ఏం అర్ ఓ కార్యాలయం మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం లోని నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం
## కుటుంబానికి భరోసా



**సీతానగరం జూన్ 2 మేజర్ న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన జనసైనికుడు గవర ముసలి నాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది అయితే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మొదలు పెట్టిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ప్రమాద భీమా ద్వారా ముసలి నాయుడు తల్లి జి కన్నతల్లికి మంగళగిరి లో గల ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ హాలులో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి . శాసన మండల సభ్యులు కొణిదల నాగబాబు . చీఫ్ విప్ . శాసన మండల సభ్యులు పిడుగు హరిప్రసాద్ చేతుల మీదగా అందించడం జరిగింది, ఈ మేరకు నాగబాబు మాట్లాడుతూ మనల్ని విడిచి సుదూర లోకానికి వెళ్లిన మనిషిని తీసుకొని రాలేము కానీ ఆ కుటుంబానికి ఎంతో కొంత భరోసాగా అండగా ఉండాలి అని పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి ఇలా అవ్వడం చాలా బాధాకరం అని ఆ కుటుంబాలకు అండగా ఉండాలని జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ క్రియాశీలక సభ్యత్వం అనేది మొదలు పెట్టడం జరిగింది అని తెలుపుతూ మొత్తంగా 101 మందికి 5 కోట్ల 5లక్షల రూపాయలు చెక్కుల రూపంలో పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కర్రి వాసు . జనసేన పార్టీ పార్వతీపురం నియోజకవర్గం పి ఓ సి సీతానగరం మండల నాయకులు క్రియాశీలక సభ్యత్వం వాలంటీర్ శివశంకర్ పోతల, పువ్వల సుధా, పప్పల సాయి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం బ్రోచర్లు ఆవిష్కరించిన వైసీపీ నాయకులు



**గరుగుబిల్లి, జూన్ 2 ,మేజర్ న్యూస్:** ఈనెల 4వ తేదీన వెన్నుపోటు దినముగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను సోమవారం మండల పరిధిలోని నాగూరు గ్రామంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావుతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కురిమినాయుడు,అంబటి గౌరు నాయుడు, బొత్స అప్పల నాయుడు,వాసిరెడ్డి చంద్రమౌళి, బొత్స సింహాచలంనాయుడు, మిరియాల జగ్గునాయుడు,తది తరులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుతరావు మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అయినప్పటికీ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు అనేవి ఏవి కూడా ప్రజలకు నెర వేర్చలేదన్నారు. ఈమేరకు ఈనెల 4 వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు అచ్యుతరావు పేర్కొ న్నారు. ఈకార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్ కార్యాలయాలు వద్ద సిపిఐ ధర్నాలు

### కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి - సిపిఐ



**విశాఖపట్నం, జూన్ 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విదంగా పేదలకు పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, 5 లక్షలు రూపాయలు ఉచితంగా మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సహాయం చెయ్యాలని, ఎన్నికలు ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ సిపిఐ సోమవారం విశాఖ రూరల్, సీతమ్మధార, మహారాణిపేట, ములగాడ, గాజువాక మండల తహసీల్దార్ కార్యాలయాలు వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించారు. విశాఖ రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యడు మరుపిళ్ల పైడిరాజు, జిల్లా కార్యదర్శి ఎస్ కె రెహమాన్ లు మాట్లాడుతూ సొంతిల్లు కల. ఈ కలను నిజం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని గతంలో జగన్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ, 15 లక్షల ఇళ్ల నిర్మాణం అంటూ భారీ ప్రకటన చేసి అమలులో ఘోరంగా విఫలమైంది. పల్లె ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణాల్లో సెంటు స్థలాలు కేటాయించి లబ్దిదారులను మోసం చేసింది.

ఒక సెంటు స్థలంలో పక్కా ఇల్లు నిర్మాణం సాధ్యం కాదని సీపీఐ అప్పటి నుంచి పోరాటాలు చేస్తున్నదని, పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల భూమిని కేటాయించి పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఉద్యమించిందని తెలిపారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి రూ. 4 లక్షల తో ఇళ్ల నిర్మాణాలు చేపడతానని హామీ ఇచ్చారని, పేదలకు సొంతంటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దశల్లో భారత కమ్యూనిస్టు పార్టీ లబ్ధిదారుల నుంచి అర్జీలు సమీకరించి ఇప్పటికే తహశీల్దార్ ఆఫీసుల్లో ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మూడు నెలల కిందట పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల భూమిని కేటాయించడం కోసం ఒక జీవోను విడుదల చేసింది. ఆ జీవో మేరకు ఇంటి స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్న పేదలకు విచారణ చేసి అర్హులు జాబితా తయారు చేసి ఇంటి పట్టాల పంపిణీతో పాటు ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ప్రభుత్వ నిధులను కేటాయించి ఇంటి నిర్మాణాలను చేపట్టి వీలైనంత త్వరగా పేదలకు అప్పగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.

అదే విధంగా సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. ఎన్నికల తరుణంలో పేదల సంక్షేమం కోసం అమలు చేస్తామని పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలు సక్రమంగా అమలు కావడం లేదు. అరకొర పథకాలే అందుతున్నాయి. ప్రధానంగా మహిళలు, విద్యార్థులు, రైతాంగానికి సంబంధించి సూపర్ సిక్స్‌లో అంతర్భాగమైన పథకాలేవీ అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం ఏర్పడి జూన్ 4 వ తేదీకి ఏడాది అవుతున్నా సూపర్ సిక్స్ పథకాల అమలులో జరుగుతున్న జాప్యాన్ని నిలువరించి ఆ పథకాలను అమలు చేయాలని సిపిఐ తరుపున విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాలలో కార్యవర్గ సభ్యులు ఎం మన్మధరావు, సి ఎన్ క్షేత్రపాల్, కె సత్యాంజనేయ, కె సత్యనారాయణ, కె వనజాక్షి తదితరులు రూరల్ మండల తహసీల్దార్ ఆఫీస్ వద్ద ఎం డి బేగం, ఎ దేముడమ్మ, బి పుష్పలత, ఎం సంధ్యాకుమారి, ఎన్ సూర్య కాంతం, పి దివ్య, కె లక్ష్మణరావు, బి కేశవయ్య, సీహెచ్ కాసుబాబు, కె సందీప్,కె జగ్గస్వామి, ఎన్ త్రినాధరావు, పి రమణ, కె రామ్ మహేష్ తదితరులతో పాటు ఇల్లు కోసం వ్యక్తగత దరఖాస్తులు చేసుకున్న ఆరిలోవ, మధురవాడ ఏరియాల నుండి పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలి

### సిపిఐ డిమాండ్



**గాజువాక, జూన్ 2, మేజర్‌న్యూస్:** అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం గాజువాక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ధర్నా నిర్వహించింది . ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం ఇస్తానని హామీ ఇచ్చిందని , ఏడాది గడిచినప్పటికి ఇచ్చిన హామీ నీ నిలబెట్టు కోలేదని విమర్శించారు . సూపర్ సిక్స్ హామీలను కూడా అమలు చేయలేదని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కిచ్చిన హామీలన్నింటినీ అమలు పరచాలని డిమాండ్ చేసారు. అనంతరం గాజువాక డిప్యూటీ తహసీల్దార్ బి.శ్రీనివాసరావు కు సిపిఐ ప్రతినిధి వర్గం వినతి పత్రం అందజేసింది . ఈ ధర్నా లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి , జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ , కె. అచ్యుత రావు ,పిల్లా పద్మ,. పెదపూడి దుర్గారావు, పల్లే టి పోలయ్య,చంద్ర శేఖర్ ,శివ ,గణేష్ పాల్గొన్నారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయములో

## ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



**గాజువాక, జూన్ 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబె కోలని గరుడాద్రి కొండపై కొలువు దిరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 6వ తేదీ శుక్రవారం నాడు ద్వజస్థంభ నిర్మాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల తెలిపారు. దీనికి సంబంధించి ఆలయ ప్రాంగణంలో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల నాలుగో తేదీ సాయంత్రం 6 గంటలకు విశ్వక్సేన పూజ తో ప్రారంభమై అంకురారోహణ మంగళ స్నానం తీర్థ గోష్ట మృత్య గ్రహణం, ఐదవ తేదీ గురువారం ఉదయం ఎనిమిది గంటలకు యాగశాల ప్రవేశ పూజతోపాటు అగ్ని ప్రతిష్టాపన ధ్వజ పతాక ప్రతిష్ట మంత్రపుష్పం వంటి విశిష్ట పూజలు నిర్వహిస్తారు. ఆరో తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల 47 నిమిషాలకు ధ్వజస్తంభ, యంత్ర ప్రతిష్ట మహోత్సవం శ్రీ శ్రీ శ్రీనివాసనంద సరస్వతి స్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాదు పరిషత్ అధ్యక్షుల చే అత్యంత వైభవంగా జరుగుతుందని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్తన అప్పల రెడ్డి, పెంటకోట రాజు, తిత్తి రామ్మూర్తి లీలావతి,రమణ, కోవిరి జానకి, పండూరి సత్యవతి, గవర లక్ష్మి, చిన్నమ్మలు, పద్మ, భవాని, హిమజ, పద్మ, చిట్టమ్మ, నాగమణి, శ్రీలక్ష్మి, రమాదేవి, జి. లక్ష్మి, జె. లక్ష్మి, కె. నాగమణి, కె . గంగా భవాని, ఎల్. శారద, పద్మ, రత్నకుమారి, సరస్వతి, లక్ష్మి, అనుష మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెంటయ్య రెడ్డి సేవలు మరువలేనివి



**పెదగంట్యాడ, జూన్ 2, మేజర్‌న్యూస్:** మాజీ సైనికులు బసా పెంటయ్య రెడ్డి చేసిన సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి అన్నారు. పెంటయ్య వర్ధంతి సభ 75వ వార్డ్ నెల్లి ముక్కు లో జరిగింది. ఈ కార్యక్రమానికి నిర్వాసితుల సంఘం నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పులి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ దేశం గురించి దేశ రక్షణ గురించి సుమారు 19 62 సంవత్సరం నుండి 19 79 వరకు సిపాయిగా పనిచేసి అధికారులు మన్ననలు పొందిన వ్యక్తి కీ. శే.బసా పెంట య్య చిరస్మరణీయులు అన్నారు. ఈ కార్యక్రమం లో ముద్దుర్తి శ్రీ రామ మూర్తి, నీలాపు పెంటయ్య రెడ్డి, బసా శ్రీ నివాసరెడ్డి, గొందేశి అప్పల రెడ్డి, బసా వర లక్ష్మి తదితరులు నివాళులు అర్పించారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన జర్నలిస్టులు క్రికెట్ టోర్నమెంట్



**శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్:** గుంటూరులో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అమరావతి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంటు సోమవారం అత్యంత ఉత్సాహవంతమైన వాతావరణంలో ప్రారంభమైంది.. ఆంధ్రప్రదేశ్ లోని జర్నలిస్టులకు సంబంధించి జరుగుతున్న ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి రోజు ఉదయం శ్రీకాకుళం జర్నలిస్టుల -కర్నూలు జర్నలిస్టుల జట్లు మధ్య మ్యాచ్ జరిగింది కర్నూలు జట్టు 12 ఓవర్లు ముగిసేసరికి 58 రన్స్ కొట్టగా 8 వికెట్లు కోల్పోయింది. కర్నూలు క్రికెటర్లు మధు 25 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచి రాణించాడు. అతని తప్ప ఇంకెవరు శ్రీకాకుళం జర్నలిస్టుల బౌలింగ్లో అంతగా బ్యాటింగ్ చేయలేకపోయారు. శ్రీకాకుళం జట్లు బౌలర్లు విజృంభించి రాణించారు. ఎస్ రాజేష్ 3 వికెట్లు, రాఘవ 3 వికెట్లు తో కర్నూలు బ్యాటింగ్ వెన్ను విరిచారు. అనంతరం 59 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీకాకుళం జర్నలిస్టుల క్రికెట్ టీం కేవలం 1 వికెట్ మాత్రమే కోల్పోయి 8 ఓవర్లలోనే అవసరమైన 59 పరుగు లక్ష్యాన్ని సాధించింది. దీంతో కర్నూలు జట్టుపై శ్రీకాకుళం జట్టు చిరస్మరనీయమైన అద్భుతమైన విజయం లిఖించింది. శ్రీకాకుళం బ్యాట్స్మెన్ లలో మహేష్ 27 పరుగులు, శివశంకర్ 22 పరుగులతో రాణించి శ్రీకాకుళం జట్టును విజయవంతంగా నడిపించారు.జేశాప్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మంగా గుంటూరులో 3 రోజులపాటు నిర్వహిస్తున్న అమరావతి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్లో గుంటూరు జేశాప్ కమిటీ ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ టోర్నమెంటును నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి అలాగే అమరావతి నుంచి కూడా 14 క్రికెట్ జట్లను ఈ టోర్నమెంట్ కు ఆహ్వానం పలికింది. అన్ని రకాల సౌకర్యాలు, వసతి, భోజన రవాణా ఏర్పాట్లను చేయడం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 500 మంది జర్నలిస్టులు, జేశాప్ కమిటీ సభ్యులు పాల్గొంటున్న ఈ మెగా ఈవెంట్తో గుంటూరులోను, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు క్రికెటర్లలోను క్రికెట్ సందడి వాతావరణం పూర్తిస్థాయిలో నెలకొంది.

## రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి



**మెలియాపుట్టి, జూన్ 2, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని గొప్పిలి గ్రామంలో రైతుల భూముల సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. సోమవారం మెలియాపుట్టి తాసిల్దార్ బి .పాపారావు కు వారు భూముల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ ప్రతినిధి పల్లి భానుచంద్ (యోగి)...మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం గొప్పిలి గ్రామంలో సమగ్ర భూ సర్వే రెవెన్యూ అధికారులు నిర్వహించారు. గొప్పిలి గ్రామానికి చెందిన కొంత మంది రైతుల భూములు పలాస మండలం కంట్రగడ గ్రామంలో నమోదు చేయడంతో రైతుకు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ భూములను గొప్పిలి గ్రామంలోకి మార్పు చేసి భూములకు ముటేషన్ చేయించి రైతుల పేరిట పట్టాదార్ పాసు పుస్తకాలు వెంటనే ఇప్పించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో కె .నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## 16వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



**నరసన్నపేట, జూన్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం గుండువిల్లిపేట 16వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది. చెన్నై నుండి కలకత్తా వెళుతున్న హెచ్.ఆర్ 74 బి 7548 వాహనము, 16,9781 నెంబర్ గల టెక్కలి వైపు వెళ్తున్న లారీని వెనుక వైపు నుంచి ఢీకుంది. లారీ ముందు భాగం నుజ్జు అయింది. ప్రమాదంలో లారీ క్లీనర్ మరణించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేశారు . మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

## మొదటి రోజే జూనియర్ కాలేజీ లో యోగా క్లాసులు



**కొత్తూరు, జూన్ 2, మేజర్‌న్యూస్:** వేసవి సెలవులు తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మొదటి రోజే యోగ క్లాసులు ప్రారంభ మయ్యాయి. యోగాంధ్ర లో భాగం గా కళాశాల ప్రిన్సిపాల్ జి ధనుంజయరావు ఆధ్వర్యంలో యోగ శిక్షకుడు సీరాపు రాజు నేత్రు త్వంలో యోగా క్లాసులు నిర్వహించారు. కళాశాల విద్యార్థుల తో సహా ప్రిన్సిపాల్ ధనుంజరావు, లెక్చరర్లు, సిబ్బంది యోగ క్లాసులలో పాల్గొన్నారు. ఈ యోగా వలన ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. యోగ అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టారు.

## బదిలీల సమస్యలపై డీఈఓ కు వినతి



**నరసన్నపేట, జూన్ 2, మేజర్‌న్యూస్:** యూటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ పక్షాన డీఈవో తిరుమల చైతన్య కు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కార నిమిత్తం పలు సమస్యలపై వినతిపత్రం సోమవారం సాయంత్రం అందించారు. 1. రీ అపోర్షన్ కింద మునిసిపాలిటీలలో శాంక్షన్ అయిన స్కూల్ అసిస్టెంట్ పోస్టులను డీఎస్సీకికేటాయించకుండా మొత్తం పోస్టులను ప్రమోషన్ కి ఇవ్వాలని కోరడమైనది 2. ట్రాన్స్ఫర్స్ లో యాక్ట్ పాయింట్ 18(5) క్వశ్చన్ నెంబర్ 2 ప్రకారం క్యాడర్ సీనియారిటీలో మార్క్స్ మెరిట్ ప్రకారము పాయింట్లు కేటాయించాలని సూచించారు 3. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు త్వరలో జరగబోయే మాన్యువల్ కౌన్సిలింగ్ కోసం హాలు బయట స్క్రీన్ ఏర్పాటు చేసి బయటఉన్న ఉపాధ్యాయులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరడమైనది. 4. సబ్జెక్టు వారీగా సీనియారిటీ లిస్టులను విడుదల చేయాలని ఖాళీలను ప్రకటించాలని కోరడమైనది. 5. ఉపాధ్యాయులందరూ బదిలీల హడావుడిలో వెబ్ ఆప్షన్లు ఇచ్చే హడావుడిలో ఉన్నందున డిఆర్పిలు కు ఇచ్చిన శిక్షణను ఉపాధ్యాయుల శిక్షణను వాయిదా వేయాలని కోరడమైనది. 6. సెకండరీగ్రేడు ఉపాధ్యాయుల సీనియర్టిస్టుతోపాటు ఖాళీలను ప్రకటించాలి ఈ సమస్యలపై డిఇఓ సానుకూలంగా స్పందించి నా పరిధిలో ఉన్న వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు విద్యాశాఖ అధికారి వినతి పత్రం అందించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి కోశాధికారి బి. రవికుమార్ జిల్లా కార్యదర్శిలు జి. సురేష్, టివి టి. భాస్కరరావు టీ. వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతులకు అవగాహన సదస్సులు..



**జలుమూరు, జూన్ 2, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలంలోని కౌలురైతులను గుర్తించి, కౌలు కార్డులను ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని ఈ సమావేశం నిర్వహించినట్లు ఏవో కే సురేష్ సోమవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమము తిమడాం, కొమనాపల్లి, య లమంచిలి పరిధిలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఆర్ ఎస్ కే పరిధిలో 20 చెప్పులు చేయడానికి గాను రైతులను గుర్తించి లని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే విధముగా రైతులను ప్రోత్సహించాలని వి ఏ ఏ లను కోరడం జరిగిందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు వెలమల చంద్రభూషణరావు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్లో వినతులు వెల్లువ



**కోటబొమ్మాళి, జూన్ 2, మేజర్‌న్యూస్:** సోమవారం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజాదర్బార్ నిర్వహించగా, ప్రజల నుంచి వినతులు అధిక సంఖ్యలో స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా ప్రజలు నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు, చెరువుల్లో పూడికలతీత తదితర పనులు చేయించాలని మంత్రిని కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే టెక్కలి నియోజకవర్గం, నందిగాం మండలం మొండిరాయవలస వలస, కాపుతెంబూరు , వల్లభారాయిడుపేట మరియు టెక్కలి మండలం పాత నౌపాడ, శాసనం పంచాయతీలకు చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామక పత్రలు మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదగా అందజేశారు

## కామేశ్వరరావును పరామర్శించిన అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండలం సీనియర్ తెదేపా నాయకులు వెలమల కామేశ్వరరావు మాతృమూర్తి, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి అత్తగారు సరియాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ వెలమల అన్నపూర్ణమ్మ ఇటీవల స్వర్గస్తులుల్కైన కారణంగా ఆ కుటుంబాన్ని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తర్ర రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ఎస్ ఆర్ కె వి ఎం కిట్ల పంపిణీ



**నరసన్నపేట, జూన్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రత్యేక వాహనాల ద్వారా పాఠశాలలకు కిట్స్ ను తరలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినా యుడు , సి ఆర్ ఎం టి లు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా జీవితంలో ఒక భాగం కావాలి

### ఆర్ఐఓ దుర్గారావు



శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్: యోగా జీవితంలో ఒక భాగం కావాలని ఆర్ఐఓ పి. దుర్గారావు తెలిపారు. 80 అడుగుల రహదారిలో జిల్లా వొకేషనల్ అధికారి ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా పై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగాసనాలు చేయడం వలన క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా అద్భుతమైన వనరు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేమంతా భాగస్వాములై కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తామన్నారు. ఇంటర్మీడియట్ విద్యకు 2వ తేదీన, 21వ తేదీన యోగా కార్యక్రమం ఉంటుందన్నారు. ఆయుష్ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ గనగళ్లపేటలో మే 3వ తేదీన నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ జగదీష్, డివిఈఓ, యోగా శిక్షకులు మురళీకృష్ణ, స్వాతి, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్: పెండింగ్ లో ఉన్న అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ల వద్ద వివిధ సర్టిఫికెట్లు పెండింగులో ఉన్నాయని, పెండింగ్ కు గల కారణాలు తెలియజేయాలన్నారు. సర్టిఫికేట్లు జారీచేయనందు వలన విద్యార్థులు ఇబ్బందులు పడతారని, సత్వరమే సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. రైస్ కార్డులు పెండింగులో ఉన్నాయని సంబంధించిన తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మేరేజ్ సర్టిఫికేట్లు సచివాలయాలలో పెండింగ్ లో ఉన్నాయని ఎంపిడిఓలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న అర్జీలు పై తగు చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన అర్జీలు స్వీకరించారు. 87 అర్జీలు స్వీకరించగా అందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్, డ్వామా, సర్వే అండ్ లాండ్ రికార్డులు, మహిళా శిశు సంక్షేమం, రిజిస్ట్రేషన్, సర్వ శిక్షా అభియాన్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ, ఏపిఈపిడిసియల్, జిజిహెచ్, తదితర శాఖల పై 87 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన బాలు



ఆనందపురం, జూన్ 2, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ పిఎసి సభ్యులు కోన తాతారావు కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పోస్టులు భర్తీలో భాగంగా విశాఖ జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ గా తాతారావును నియమించారు. ఈ సందర్భంగా సోమవారం ఛైర్మన్గా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆనందపురం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గొలగాని గోవింద్ (బాలు) కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### – మున్సిపల్ కమీషనర్ ప్రసాద్



శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, ప్రతీ ఇంటికీ యోగాంధ్ర ప్రాముఖ్యత తెలియాలని శ్రీకాకుళం మున్సిపల్ కమీషనర్ ప్రసాద్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యక్రమంలో ప్రతీ ఇంటికి యోగాంధ్ర గోడ పత్రికను విడుదల చేసి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలుపు మేరకు, ప్రతీ ఇంట్లో యోగా తప్పనిసరని, వాటి ప్రాముఖ్యతను తెలియజేయటమే ముఖ్య ఉద్దేశ్యంగా, స్థానిక కిమ్స్ వైద్యశాల ప్రముఖ వైద్యులు సోమేశ్వర రావు, వారి బృందం అందించిన సహకారంతో గోడపత్రికను విడుదల చేశామని, యోగా పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 80 అడుగుల రోడ్డులో ప్రతీ రోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్ర – యోగా శిక్షణ తరగతులు ప్రతి రోజూ ఉదయం 6:30 నుండి 7:30 వరకు 80 అడుగుల రోడ్డులో కొనసాగుతాయన్నారు. యోగా శిక్షణలో పాల్గొనడానికి అందరూ ఆహ్వానితులేనన్నారు. గోడపత్రికను జిల్లాలో ప్రతీ ఇంటికీ చేరవేస్తామని, ఇందుకు సహకారమందించిన కిమ్స్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్యశాల బృందం, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల. మోహన్ పాల్గొన్నారు.

## 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్



శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్: జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కారం అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేష్ తో ఆయన మొక్కలు నాటే కార్యక్రమం పై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటుటకు ముందుగా గోతులు చేసేందుకు స్థలాలను గుర్తించాలని మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ సుగుణాకరరావును ఆదేశించారు. మొక్కలు నాటే స్పాట్ ల లోకేషన్స్ పెట్టాలన్నారు. ఎన్ని మొక్కలు నాటితే అన్ని ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ముందుగా లోకేషన్స్ ఇస్తే మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. తహసీల్దార్లు, ఎంపిడిఓలు తక్షణమే మొక్కలు ఏర్పాటు చేసే లోకేషన్స్ పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు ఎక్కడెక్కడ మొక్కలు నాటుతారో ఆ లోకేషన్స్ పంపాలన్నారు. ఉద్యాన వన శాఖ, వ్యవసాయం, సుడా, డిఆర్డిఏ, డ్వామా, మున్సిపల్ కార్పొరేషన్, మొక్కలు నాటిన తర్వాత ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, జిల్లా అధికారులు, ఎఫ్ఆర్ఓలు రాజశేఖర్ ఏడుకొండలు, డిప్యూటీ రేంజ్ అధికారి వెంకట్, రమణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామక పత్రాలు అందజేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్: ఫీల్డ్ అసిస్టెంట్ గా బాగా పని చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్బోధించారు. టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి కార్యాలయంలో ఆయన ఫీల్డ్ అసిస్టెంట్స్ (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు) నియామక పత్రాలు మంత్రి చేతులు మీదగా అందజేశారు. టెక్కలి నియోజకవర్గం, నందిగాం మండలం మొండిరాయవలసవలస, కాపుతెంబూరు, వల్లభరాయుడుపేట, టెక్కలి మండలం పాత నౌపాడ, శాసనం పంచాయతీ ల వారికి ఆయన అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## యోగాంధ్ర ఏర్పాట్లు పరిశీలించిన శాసన సభ్యులు గొండు శంకర్



శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్: గణగళ్లపాలెంలో యోగాంధ్ర ఏర్పాట్లును స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు పరిశీలించారు. యోగాంధ్రలో పాల్గొంటున్న మత్స్యకారుల పై జాయింట్ కలెక్టర్ తో చర్చించారు. యోగా పాల్గొంటున్న వారు సమయానికి చేరుకోవాలన్నారు. యోగాంధ్ర కు అందరూ ఆహ్వానితులేనని అన్నారు. యోగాతో పరిపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చన్నారు. పరిశీలనలో శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు కె. సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, మున్సిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ సుధీర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు నందు డైరెక్ట్ ఏజెంట్లుగా పనిచేయుటకు దరఖాస్తులను స్వీకరణ



శ్రీకాకుళం, జూన్ 2, మేజర్‌న్యూస్: తపాలా శాఖ, శ్రీకాకుళం పోస్టల్ డివిజన్లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్సు నందు డైరెక్ట్ ఏజెంట్లుగా పనిచేయుటకు SSC10 వ తరగతి పాస్ అయిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించటం జరుగుతున్నది. ఆసక్తి గలవారు పూర్తి వివరాలకై మీ దగ్గరలోని పోస్టాఫీసును సంప్రదించగలరు మరియు దరఖాస్తులు జూన్ 10 ఆఖరు తేది నాటికి దరఖాస్తులు సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, శ్రీకాకుళం డివిజన్ –532 001 వారి చిరునామా పై రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ స్పీడ్ పోస్ట్ ద్వారా కానీ పంపవలెను. సదరు దరఖాస్తుతో ఆధార్ కార్డు మరియు పాన్ కార్డు జెరాక్స్ పంపగలరు. PLI/RPLI ఇన్సూరెన్సు డైరెక్టర్ ఏజెంట్ కేవలం చేసిన పాలసీలపై కమీషన్ ఆధారితం మాత్రమే, ఇది ఎటువంటి ఉద్యోగ ప్రకటన కాదని గమనించగలరని శ్రీకాకుళం పోస్టల్ సూపరింటెండెంట్ వందాన హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యవంతం



**ఆమదాలవలస, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో పాలపోలమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా సోమవారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవుని శరీరంలో అనారోగ్య సమస్యలను తొలగించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని మునిసిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్ సూచించారు. ప్రతి ఒక్కరు ప్రతి దినం యోగా నిర్వహించుకోవాలని తెలియజేశారు. యోగ ఉపయోగాల గురించి ప్రభుత్వం అవగాహన సదస్సులను నిర్వహించి, యోగా కార్యక్రమాలను జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, యోగా గురువులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని ఆంజనేయపురం



**టెక్కలి, జూన్ 2, మేజర్‌న్యూస్:** టెక్కలి మేజర్ పంచాయతీ ఆంజనేయపురం గ్రామానికి కనీసం మౌలిక వసతులు లేదంటే నమ్మగలరా! పేరుకే టెక్కలి మేజర్ పంచాయతీలో ఒక వీధి 20 వార్డు అభివృద్ధి నోచుకోని వార్డ్ ఏళ్లు గడుస్తున్నా ఆ రహదారి అభివృద్ధి మాత్రం జరగట్లేదు. ఈ రహదారి మీదుగా సుమారుగా 6 గ్రామాల ప్రజలు నిత్యం జీవనం సాగిస్తున్నప్పటికి కనీసం ఈ రహదారిని పట్టించుకునే నాధులు కరువయ్యారు. ఇదే రహదారిలో వెళ్తున్నా ఎన్నో గ్రానైట్ పరిశ్రమలు ఎంతగానో అభివృద్ధి చెందుతూ గవర్నమెంట్ కి ఎంతో లాభ దాయకంగా మారినప్పటికీ కనీసం ఈ రోడ్డు మరమ్మత్తుల కోసం కనీసం కృషి చేయని పరిస్థితి. ఓట్ల కోసమే తప్ప మా గ్రామ అభివృద్ధి కోసం ఏ పార్టీ కూడా పనిచేయట్లేదు అని గ్రామస్తులు అంటున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఫలితం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మా గ్రామం పక్కన ఉన్న వాటర్ టెక్కలి మొత్తం వెళ్తుంది. కానీ అతి చేరువులో ఉన్న మా గ్రామం వైపు ఒక చుక్క మంచినీరు కూడా దొరకలేని వయనం. ఎన్నిసార్లు విన్నవించుకున్న కనీసం పట్టించుకోని ప్రభుత్వ అధికారులు.ఇకనైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వాలు స్పందించి మా గ్రామ రహదారుల నిర్మాణం మరియు మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తారని ఆంజనేయపురం గ్రామ ప్రజలు ఆశ గా ఎదురుచూస్తున్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



**దుంబ్రిగుడ, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు, చిన్నారులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, చిన్నారులకు ముగింపు రోజున బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కట్యాచార్యులపేటలో కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**ఆమదాలవలస రూరల్, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం కట్యాచార్యుల పేటలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఖరీఫ్ వ్యవసాయ సాగులో రైతులు పాటించాల్సిన పద్ధతులను రాగోలు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు ఉదయబాబు, హేమలత తెలియజేశారు. ఆధునిక పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ సిఫారసు మేరకు ఎరువులు, పురుగుల మందులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు, కృషి విజ్ఞాన్ కేంద్రం ఇన్చార్జి యాసిన్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**– సీఎం చంద్రబాబు పేదల పక్షపాతి– ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలవడమే ఆయన ధ్యేయం**

**– సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో మందికి మేలు**

**– పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, జూన్ 2, మేజర్‌న్యూస్:** ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని, ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలవడమే ఆయన నైజం అని, సిఎం ఆర్ ఎఫ్ నిధులు ఎంతో మందికి మేలు చేస్తాయని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులు..కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి యొక్క నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని 14 మందికి 8 లక్షల 71 వేలు రూపాయలు విలువైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు.అనారోగ్యం బారిన పడి ఆర్థికంగా చితికి పోయి కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండగా నిలుస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి పలాస నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 14 మందికి గాను 8 లక్షల 71 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు యిచ్చి ఆదుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల మరియు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యాంత్రికరణ సాగుపై అవగాహన



**ఆమదాలవలస, జూన్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం మండలం సింగుపురం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా వికసితే కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పరిస్థితులలో కూలీల కొరత అధికంగా ఉండటం చేత పొడి ఎద పద్ధతిలో వరిని సాగు చేసే రైతు సోదరులు విత్తనము మరియు ఎరువులు ఒకేసారి వేయి యంత్రంతో వరి వేసుకుంటే మంచిదిని, నాటు వేసే రైతు సోదరులు యాంత్రీకరణ, శ్రీ పద్ధతిలో వరి నాటుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ వివరించారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వరి పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ గాంధీ మాట్లాడుతూ తొలకరిలో వరిని ఆశించి నష్టపరిచే చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. వ్యవసాయ పరిశోధనా స్థానం రాగోలు శాస్త్రవేత్త అయిన డాక్టర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొడి ఎదలో కలుపు మందులు వాడకంలో మెలకువలు, మొండి కలుపు నివారణ చర్యలు గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి శాస్త్రవేత్త ఆనందితాపాల్ మాట్లాడుతూ యువత వృత్తి నైపుణ్యత శిక్షణలు నేర్చుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని కోరారు. వీటితోపాటు క్రిమిసంహారక మందులు విచక్షణారహితంగా వాడవద్దని రైతులను కోరారు. పాలిచ్చే ఆవుల పోషణ, అధిక పాల దిగుబడికి చేపట్టవలసిన చర్యలు, దూడలలో టీకాల గురించి శ్రీకాకుళం ఆత్మ పథకం డిపిడి డాక్టర్ వెంకటేశ్వరరావు వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఉషాకుమారి మాట్లాడుతూ నీటి కుంటలు తయారు చేయటం, నీటి కుంటలు ఉపయోగాలు గురించి, ఈ పంట నమోదు గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అన్నపూర్ణమ్మ అద్వకేట్ మాట్లాడుతూ జీవవైవిధ్యం పెంపొందించడంలో ప్రకృతి వ్యవసాయం ఎంతో కీలకమని తెలియజేస్తూ రైతులకు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయమని కోరారు. ఈ కార్యక్రమానికి సింగుపురం సర్పంచ్ ఆదిత్య నాయుడు, వ్యవసాయ అనుబంధ రంగాల క్షేత్రస్థాయి సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.

## కోసమాలలో ఓరియెంటేషన్ శిక్షణ



**మెలియాపుట్టి, జూన్ 2, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని కోసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని కుక్ కం హెల్పర్స్ ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 78 మంది కుక్ కం హెల్పర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు .ఒకవైపు ఎండ వేడి ఎక్కువగా ఉన్న అందరు సి సి హెచ్ లు పాల్గొని ట్రైనింగ్ ని ఆస్వాదించారు రిసోర్స్ పర్సన్ గా పలాస నుండి కుమ్మరి పెద్దింటమ్మ పాల్గొని అమరావతిలోని ఆమె తీసుకున్న శిక్షణ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని వివరించారు .ఉదయం సెషన్ లో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్.దేవేందర్ రావు మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన పథకంలోని లక్ష్యాలు ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని వివరించారు .ప్రభుత్వం ఏ ఉద్దేశంతో నైతే విద్యార్థులని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఆశిస్తుందో దాన్ని పూర్తిస్థాయిలో అమలు పరచాలని కోరారు..మండల విద్యా శాఖాధికారి – 2 ఎం పద్మనాభరావు మాట్లాడుతూ..ఒక తల్లిలా ఆదుకొని సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు.మధ్యాహ్న భోజన పథకం మెనూ కోసం ప్రతి ఒక్కరిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఆర్ఎంటిలు , ఎం ఐ ఎస్ డేటా ఎంట్రీ నాగ రాజు, ఆపరేటర్ బాలరాజు తదితరులు పాల్గున్నారు.

## ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

### సిఐటీయూ ఆర్ రాము



**అచ్చుతాపురం, జూన్ 2, మేజర్న్యూస్:** అచ్చుతాపురం మండలం మల్లవరం ,జగన్నాధపురం గ్రామల్లో ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశంలో ఆందోళన నిర్వహించి బకాయి పడ్డ ఎనిమిది వారాల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులు అర్ధాకులతో జీవిస్తున్నారని 8 వారాల నుండి వేతనాలు బకాయి పెట్టడం అన్యాయం వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు మంచినీరు ,మజ్జిగ వంటివి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పార, తట్ట, గునపయాకి డబ్బులు చెల్లించాలని, వేసవి వేతనం కూడా కలిపి 30% అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకి 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారంగా 307 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులందరికీ మండలంలో అన్ని గ్రామాల్లోనూ పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల రక్షణకు సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రతి వారం వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హిందూ సామ్రాజ్య దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి



**అచ్చుతాపురం, జూన్ 2, మేజర్న్యూస్:** రాంబిల్లి మండలంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాబిషేకం జరిగిన రోజు జ్యేష్ట శుద్ధ త్రయోదశినాడు ఈ నెల 9 వ తేదీన హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతీ గ్రామంలోను జరుపుకోవాలని సమరసతా సేవా ఫౌండేషన్ యలమంచిలి సబ్ డివిజన్ కార్యదర్శి కొల్లి అప్పారావు అన్నారు. సోమవారం రాంబిల్లి శ్రీ పైడితల్లమ్మ ఆలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది. యోగాంధ్రాను విజయవంతం చెయ్యాలని ఈ నెల 21 వ తేదీన యోగా దినోత్సవం జరుపుకోవాలని ,అలాగ ప్రతీ నెలా దేవాలయ కేంద్రంగా జరగవలసిన కార్యక్రమాలు పౌర్ణమి రోజు సామూహిక హారతి,వారం వారం భజన,ఏకాదశి రోజు నగరసంకీర్త తప్పకుండా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమాలకు గ్రామంలో అందరిని ఆహ్వానించుకోవాలన్నారు.మండల కన్వీనర్లు చింతకాయల గగన్ గుమార్,కారే రాముడు, గణేష్,చక్రీ, సుమంత్, వెంకన్న, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాల కార్యక్రమంలో తెలుగుపై అవగాహన



**అచ్చుతాపురం, జూన్ 2, మేజర్న్యూస్:** సోమవారం అచ్యుతాపురం శాఖ గ్రంధాలయంలో ఓరియంటేషన్ లో భాగంగా విజ్ఞాన వేసవి శిబిరాల కార్యక్రమానికి విచ్చేశారు. విద్యార్థిని విద్యార్థులు మొత్తం12పాల్గొన్నారు తదుపరి తెలుగు టీచర్ లలిత తెలుగు పండిట్ పై ఆమె మాట్లాడారు ధర్మ బోధన అనే పాఠం పై తెలుగులెసన్ చెప్పడం జరిగింది ఆంధ్ర మహాభారతంలో నన్నయ్య రచించిన ఆది పర్వంనుండి గ్రహించబడింది మహాభారతాన్ని సంస్కృతంలో రచించింది ఆమె అన్నారు దానిని తెలుగులోకి అనువాదించివారు నన్నయ తిక్కన ఎర్రన్న అని ఆమె అన్నారు మన దేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తి భరతుడు ఆయన పేరు మీదుగా మన దేశానికి భారతదేశం అనేకూడా పేరు వచ్చింది ఆమెచెప్పారు ఆయన తల్లిదండ్రులు శకుంతల దృశ్యంతుడు. కణ్వ మహర్షి ఆశ్రమంలోవిశాంతుడు శకుంతలను గాంధర్వ వివాహం చేసుకున్నాడ ని ఆమె వివరించిందిఇంకా ఎలా భారతంలో అనేకమైన ముఖ్య ఘట్టాలను పిల్లలకు విపులంగా వివరించింది తదుపరి స్థానిక లైబ్రేరియన్ మాట్లాడుతూ ఈనెల జూన్4. 5 తారీకుల్లో అచ్యుతాపురంమండల పరిధిలోగల వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛభారతపై వ్యాస రచన మరియు డ్రాయింగ్ క్విజ్ పోటీలు నిర్వహించబడును కాబట్టి ప్రతి విద్యార్థి కూడా బుధవారం 9:00 గంటల కు అచ్యుతాపురం లైబ్రరీ వద్దకు వచ్చి హాజరు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

## చెరువులో వ్యర్థాలు మళ్లిస్తున్నారని గ్రామాల ప్రజలు జోనల్ కమిషనర్ కు వినతి



**భీమునిపట్నం, జూన్ 2, మేజర్న్యూస్:** భీమిలి జోన్ మున్సిపల్ కమిషనర్ కి చిల్లపేట పెద్ద చెరువు పై వినతి పత్రం సోమవారం అందజేశారు. చిల్లపేట పెద్ద చెరువు లోనికి మళ్లీ వ్యర్థాలు మల్లింపువలన చాలామంది. చెరువు పక్కకు వెళ్లే ప్రతి ఒక్కరూ దుర్వాసనకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగాసంగివలస ఎన్నారై హాస్పటల్ వ్యర్థా లను చిల్లపేట పెద్ద చెరువులోనికి మళ్ళించటం ద్వారా కాలుష్యం అవుతుంది,ఇది చాలా బాధాకరం. గత వైస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో సుమారుగా 6,కోట్ల 50 లక్షల రూపాయలతో ఈ పెద్ద చెరువును బాగు చేసి బ్యూటిఫికేషన్ పనులు చేపట్టడం జరిగింది. ఇప్పుడు నమ్మీవాని పేట, ఆదర్శనగర్, ఎర్ర చెరువు బీమిలి రోడ్డు, నల్లకోనేరు మీదగాకలస్తుండేది, ఇప్పుడు ఇలా అనేక గడ్డల ద్వారా కూడిన వ్యర్థాల నీటిని ఈ చిల్లపేట పెద్ద చెరువులో కలపడం చాలా దారుణం,పార్కుగా తయారు చేయవలసిన ఈ చెరువుని చెడు వ్యర్థాలతో కలుషితంచేయటం సమంజసం కాదు, తమరు పరిశీలన చేసి వెంటనే చిల్లపేట పెద్ద చెరువులో వ్యర్థాల నీటిని కలవకుండా చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ రెండో వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర్ రెడ్డి, విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, కార్మిక సంఘం నాయకులు దల్లి అప్పల రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు శివాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

## గర్నికం సంపద కేంద్రంలో తయారైన ఉత్పత్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విక్రయం



**రావికమతం, జూన్ 2, మేజంన్యూస్:** గర్నికం పంచాయతీ కి చెందిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో ఉత్పత్తి అయిన వర్మి కంపోస్ట్ ఎరువు ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విక్రయించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఈవో పి ఆర్ డి బానోజీ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక అమ్మకం కౌంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లో కిలో పది రూపాయల చొప్పున వర్మి కంపోస్ట్ ను అమ్మకానికి ఉంచారు. కేజీ ప్యాకెట్ నుంచి 25 కిలోల వరకు ప్యాకెట్లు చేసి అమ్మకానికి సిద్ధం చేశారు. ఈ ఎరువుతో సంపద కేంద్రం వద్ద పండించిన వంకాయలు, మిర్చి, కొబ్బరికాయలు, బొప్పాయి కాయలు కూడ అమ్మకానికి ఉంచారు. ఈ స్టాల్ లో 2వేల 305 రూపాయలు ఉత్పత్తులు అమ్మగలిగామని బానోజీ రావు తెలిపారు. ఈ కేంద్రాన్ని సందర్శించిన అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి గర్ణికం పంచాయతీ కార్యదర్శి స్వామి, క్లాప్ మిత్రులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో అన్ని పంచాయతిలు సంపద సృష్టించాలని పిలుపునిచ్చారు.

## నేడు రైవాడలో ఏరకాలమ్మ తల్లి పెద్ద పండుగ

**దేవరాపల్లి, జూన్ 2, మేజర్న్యూస్:** మండలంలోని రైవాడ గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ ఏరకాలమ్మ తల్లి అమ్మవారి పెద్ద పండగ మహొత్సవం మంగళ ˇవారం అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 13 ఏళ్ల తర్వాత జరిగే ఈ పండగకు అత్యంత ప్రాధాన్యత సంతరించు కుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. జలాశయం దిగున ఉన్న అమ్మవారికి ఉదయం నుంచి ధూప దీప నైవేద్యాలతో భక్తులు తమ కోర్కెలు తీర్చుకుంటారు. అనంతరం గ్రామ పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించనుట్లు తెలి పారు. అనంతరం గ్రామంలో అదేరోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## రైతులకు అందుబాటులో వరి విత్తనాలు

**డుంబ్రిగుడ, జూన్ 2, మేజర్న్యూస్:** మండల రైతులకు 90 శాతం రాయితీపై వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారిని నీలవేణి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమండలంలో ఉన్న రైతులు వారి వారి యొక్క పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డులు రైతు సేవ కేంద్రాలకు తీసుకువెళ్లి 90 శాతం రాయితీపై వరి విత్తనాలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఎవరి ఆకలి తీర్చడం కోసం యోగాసనాలు

**- ప్రజా వ్యతిరేకతను అడ్డుకోవడం కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నం**

**- ప్రజలు అర్థం చేసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం వేడుక**



**దేవరాపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** యోగ ఉపాధి కూలీలు ఆకలి తీరుస్తుందా..! యోగ రైతులకు పండించిన పంటకు మద్దతు ఇస్తుందా..! యోగ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మీంట్ చేస్తుందా..! యోగ నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేస్తుందా..! యోగ విద్యా, వైద్యం మౌలిక సదుపాయాలు కల్పిస్తుందా..!యోగ అధిక ధరలు తగ్గిస్తుందా..! యోగ దళితులు, గిరిజనులు సమస్యలు పరిష్కారం చేస్తుందా..! యోగ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటికరణను ఆపుతుందా..! యోగతో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా వస్తుందా..! ఉద్యోగ, ఉపాద్యాయ, కార్మికులు సమస్యలు పరిష్కారం చేస్తుందా..! ఇలా దేశంలో అనేక సమస్యలు ఉండగా మోదీ ప్రభుత్వ ప్రజలు దృష్టిని పక్కకు మళ్లిస్తుందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న ఆరోపించారు. దీనికి సంబంధించిన ఒక ప్రకటన సోమవారం విడుదల చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ యోగా ఒక్కటే సర్వరోగ నివారిణి అన్నట్లుగా నమ్మ బలుకు తుందన్నారు. ఇందులో భాగంగానే ఏటా యోగా కార్య క్రమాలకు పిలుపు నిచ్చిన కేంద్రం ఈ ఏడాది మే 21 నుంచి జూన్ 21వరకు నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. అంతే తడువుగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఎద్దు ఈనిందంటే దూడను కళ్లంలో కట్టేయమన్నట్లుగా కేంద్రం ఇలా పిలుపునిచ్చిందో లేదో వెంటనే యోగాంధ్ర అంటూ ప్రకటించింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ నెల 21న ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీనే విశాఖపట్నం వస్తాను అని ప్రకటించారు.రోజు రెండు లక్షల మందితో యోగాసనాలు వేయించాలని లక్ష్యం కూడా పెట్టేసుకున్నారు. ముందు మునుపు ఇటువంటి కార్యక్రమాలు చేశావా? అంటే ఇటువంటివేమీ లేదనే చరిత్ర చెబుతోందన్నారు. వ్యాయామంపై ప్రభుత్వానికి అంత చిత్తశుద్ధి ఉంటే, పాఠశాలల్లో వ్యాయామం అమలు చేసి ఉపాధ్యాయులను నియమించే పని చేయకుండా క్రమబద్ధీకరణ పేరుతో పోస్టులనే లేపేసింది. అయినా యోగాను ఎందుకు ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా రంటే ప్రధాని మోడీని ప్రసన్నం చేసుకోవడానికి ప్రభుత్వం తహతహలాడుతోందని అర్దమోతుందన్నారు. యోగను అంతలా నిర్వహించాలంటే మరి జనం రావాలి కదా? ఇందుకు కూటమి పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు వారి కార్యకర్తలు విభాగం ముందుకు వచ్చే అవకాశం లేదు ఎందుకంటే వారికి తెలుసు యోగా అనేది సర్వరోగ నివారిణి కాదని ఇందు కోసం వైద్యారోగ్య శాఖ సూచనలు, సలహాలు ఉన్నాయని, ఇదంతా ముసుగులో బిజెపి చేస్తున్న మత ప్రచారమని. కాబట్టి ప్రధాని నుంచి ప్రశంసలు పొందాలంటే సామాన్య ప్రజానీకాన్ని నమ్మబలకాలన్నారు. శిక్షణలు విశాఖపట్నం వచ్చిన రోజు పెద్ద ఎత్తున జనం కదిలేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకోసం మన జిల్లా అధికార యంత్రాంగం పడరాని పాట్లు పడుతోందని అన్నారు. ఒకటి రెండూ కాదు సుమా! కొన్ని శాఖల అధికారుల సమన్వయంతో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎంతో మంది ఉన్నతాధికారులను సమన్వయకర్తగా నియమించారు. ఇప్పటికే యోగాంధ్ర, యోగా స్ట్రీట్ పేరిట గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా యోగా శిక్షణలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. చివరికి వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు కూడా నిర్వహిస్తున్నారు, అధికార పార్టీల నాయకులు, కార్యకర్తలు, యోగాసనాలకు ముందుకు రాలేదో? ఏమో మరి, యోగాసనాలకు మించి రెక్కలు ముక్కలు చేసుకుని ఉపాది కూలీలు వేల మందితో యోగాసనాలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో కొద్ది రోజులుగా ఉపాది పనుల పర్యవేక్షణ కన్నా ఈ కార్యక్రమం నిర్వహణే ప్రాధాన్యత అంశంగా మారిపోయింది. యోగా ప్రదర్శనల కోసం అధికారుల తిప్పలు ఈ విధంగా ఉంటే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అజెండా వేరుగా ఉంది. బిజెపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, ముఖ్యంగా విద్య వైద్య రంగాల ప్రయివేటీకరణపై ప్రశ్నించే ఖర్మ సిద్ధాంతం జనానికి ఎక్కించాలి. ఓంకార పాదంతో మొదలు పెట్టే యోగా ముసుగులో మత ప్రచారం చేయడం చాలా సులువుగా ఉంటుంది. సరిగ్గా బిజెపి, దాని మద్దత్తు సంస్థ ఆర్ఎస్ఎస్ కు కావాల్సింది కూడా అవే ప్రజలంతా యోగాసనాల్లో ఉంటే, వైద్యరంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పట్టడం కూడా సులువే స్వామికార్యంతో పాటు స్వకార్యం అన్నట్టుగా ఇప్పటికిప్పుడు వైద్యరంగం ప్రభువేటీకరణపై వ్యతిరేకతను తగ్గించు కోవచ్చు. భవిషత్తులో ఖర్మ సిద్ధాంతంలోకి ప్రజలను నెట్టెసే ప్రయత్నంమే ఈ యోగ సిద్ధాంతం తప్ప మరోకరు కాదు అన్నది ప్రజలు అర్థం చేసుకోవాలని వెంకన్న పేర్కొన్నారు.

## ప్రోటోకాల్ విస్మరించిన డీలర్ల పై చర్యకు ఫిర్యాదు



**రావికమతం, జూన్ 2, మేజర్‌న్యూస్:** డిపోలలో రేషన్ సరుకుల అమ్మకం కార్యక్రమం పై సమాచారం ఇవ్వని రేషన్ డీలర్ల పై చర్య తీసుకోవాలని గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ సోమవారం డిప్యూటీ తాసిల్దార్ జి అప్పలనాయుడుకు ఫిర్యాదు చేశారు. రేషన్ డిపో లలో సరుకులు పంపిణీ ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించిన విషయం తెలిసిందే నని అయితే తన పరిధిలో ఉన్న గొంప, గుడ్డిప రేషన్ డిపోలలో ఆదివారం సరుకుల అమ్మకం ప్రారంభించినప్పటికీ తనకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రోటోకాల్ విస్మరించిన ఈ ఇరువురి డీలర్ల పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈ 4వ తేదీన వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం



**పాయకరావుపేట, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఈనెల 4వ తేదీన వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇంచార్జ్ తహసిల్దార్ గారా ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడుస్తున్న పథకాలు అమలు చేయకపోవడంతో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లంక సూర్యనారాయణ,దగ్గుపల్లి సాయిబాబా,జగతా శ్రీను,పార్టీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి సత్య మహేష్, దేవవరపు రాజేష్ ఖన్నా,ధనిశెట్టి తిరుమలేశ్వర రావు, జగతా శ్రీనివాస్, కొప్పిశెట్టి రామ్మోహన్,కేసనకుర్తి సత్తిబాబు,పోసిన వీరబాబు,రమణ తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడక పంచాయతీలో చెత్త తొలగిస్తున్న దృశ్యం



**అచ్చుతాపురం, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో పూరిమడక పంచాయతీలో గ్రామ సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య కార్మికులచే చెత్తను తొలగిస్తున్నామని గ్రామ సర్పంచ్ తెలిపారు. పూడిమడక పంచాయతీలో ఎక్కడ చెత్త లేకుండా చేస్తామని అన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీపీ



**కే కోటపాడు, జూన్ 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసినందుకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు, ఎం,పీ,పీ రెడ్డి జగన్మోహన్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించారు . రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఆరోజు మండలంలోని 32 పంచాయతీల నుండి బైక్ ర్యాలీ మండల కేంద్రం కే కోటపాడు నుండి ప్రారంభమై నియోజకవర్గ కేంద్రం మాడుగుల,లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ, ఉప ముఖ్యమంత్రి, బూడి ముత్యాల నాయుడు, నాయకత్వంలో ఈ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జగన్మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రొంగలి సూర్యనారాయణ, వైయస్సార్సీపి నాయకులు ఏటుకూరి రాజేష్, గొర్రెపోటు వెంకట్రావు, చీపురుపల్లి అచ్చిబాబు, ఏ సాయి ప్రసాద్ గంతకర్ల సతీష్, రొంగలి శంకర్రావు, సమ్మెంగ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు

## జూన్ 4న వెన్నుపోటు దినం



**కే కోటపాడు, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక బొడ్డేడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరకు వైఎస్ఆర్సిపి పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి, మన అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జూన్ 4న వెన్నుపోటు దినంగా ప్రకటించడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం అయినప్పటికీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, మోసపూరితన వాగ్దానాలతో, గద్దెనెక్కిన చంద్రబాబు, రైతులకు రైతు భరోసా, అమ్మ ఒడి, ఉచిత బస్సు, సూపర్ సిక్స్ పథకాలని నెరవేర్చలేదని విమర్శించారు, గత మన ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన రోజునే నుండి ఎడాదిలోపే పథకాలన్నీ అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కే చెల్లుతుందని అన్నారు, రానున్న రోజుల్లో వైసీపీ అధికారంలోకి వస్తుందని, మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూస్తామని, పార్టీలో కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచులు కాండ్రేగుల నూకరాజు,బొడ్డేడ శ్రీనివాసరావు,దిమ్మల అప్పారావు బి శెట్టి గంగా అప్పలనాయుడు,ఆడారి త్రిమూర్తులు, యందల సింహాచలం నాయుడు, కర్రీ పెద్దబ్బాయి,సుందరపు తాతాజీ, ఎంపిటిసిలు మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు,కాండ్రేగుల జగన్,దొడ్డి బుజ్జి, పెతకం శెట్టి రామ జోగినాయుడు, షేక్ ఇస్మాయిల్, దొడ్డి బాలాజీ, సమ్మెంగ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఫార్మాసిటీలో గ్రావెల్ దొంగల సమావేశం

**పరవాడ, జూన్ 2, మేజర్‌న్యూస్:** గ్రావెల్ అక్రమంగా తరలించడానికి అమ్మకాలకు గ్రావెల్ దొంగలు అంతా కలిసి ఫార్మాసిటీలో గల ఒక పరిశ్రమలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో దొంగలంతా కలిసి ఏపీఐఐసీ, ప్రభుత్వ భూముల్లోను, గెడ్డ వాగుల్లోనూ అక్రమ గ్రావెల్ తవ్వకాలపై చూసి చూడనట్లు వదిలేసే విధంగా కొందరితో ఒప్పందం చేసుకునేందుకు ఒక పరిశ్రమలో సమావేశం ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా ఫార్మా పరిశ్రమల ఏర్పాటు కాకుండా మిగిలిన ఖాళీ స్థలాలలో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు చేపడుతున్న దొంగలు ఏకంగా ప్రభుత్వ భూముల్లోనూ గెడ్డ వాగుల్లోనూ మరింత గ్రావిల్ ను అక్రమంగా తవ్వడానికి ఫార్మాసిటీలో గ్రావెల్ అమ్మకాలు చేస్తున్న కాంట్రాక్టర్ లు అందరూ కలిసి ఒక పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి సహాయంతో ప్రత్యేకంగా తమ అక్రమ గ్రావిల్ త్రవ్వకాలు కు అడ్డు రాకుండా ఉండేందుకు కొందరిని ఈ సమావేశానికి ఆహ్వానించారు. ఇప్పటికే అక్రమ గ్రావిల్ దొంగలు కాంట్రాక్టర్ అవతారం ఎత్తి మైనింగ్ ,రెవెన్యూ, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులు సిబ్బందిని ప్రసన్నం చేసుకుని ప్రతిరోజు రాత్రి సమయంలో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు చేపడుతున్నారు .అయితే తమ అక్రమాలకు అడ్డు రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలపై మంగళవారం సమావేశంలో ప్రత్యేక నిర్ణయం తీసుకోనున్నారని తెలిసింది. ఫార్మాసిటీలో ఒక పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి భరితెగించి గ్రావెల్ దొంగలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏమి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే. గత కొంతకాలంగా పరవాడ ప్రాంతంలో అక్రమ గ్రావెల్ వ్యాపారాలు జరుగుతున్న తమ కళ్ళముందే గ్రావెల్ కుప్పలు కనిపిస్తున్న సంబంధిత అధికారులు చేతులు ముడుచుకుని కూర్చోవడంతో ఇప్పటికే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఆ వైపు ఏకంగా గ్రావెల్ దొంగలు అందరూ కలిసి కాంట్రాక్టర్ రూపంలో కొందరితో ఫార్మా పరిశ్రమలో సమావేశం ఏర్పాటు చేయడం వారి భారీ తెగింపుకు అర్థం పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు పరవాడ మండలంలో అక్రమ గ్రావెల్ దారులు పై తప్పకుండా చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు పెడితేనే ఈ దందా అగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని తగిన చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 2, మేజర్‌న్యూస్:** అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక లో కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి వై.



సత్యన్నారాయణ రావు, కె.ఆర్.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మిలు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. అదే విధంగా డివిజన్, మండల, గ్రామస్థాయి లలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి గడువులోపల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుధీర్, జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కోరిక మేరకే మళ్ళీ తెరుచుకున్న రేషన్ షాపులు

### రేషన్ డిపోలను ప్రారంభించిన సీఎం రమేష్



**అనకాపల్లి ప్రతినిధి ,జూన్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో రేషన్ షాపులు ఆదివారం నుంచి మళ్లీ తెరుచుకున్న నేపథ్యంలో సోమవారం అనకాపల్లి పట్టణంలో గాంధీ నగర్ లో మరియు చోడవరం మండలం ముద్దుర్తి గ్రామం లో రేషన్ డిపోలు పున:ప్రారంభంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గ పాల్గొని స్వయంగా లబ్ధిదారులకు సరుకులును పంపిణి చేశారు.ఈ సందర్భంగా సి.ఎం రమేష్ మాట్లాడుతు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సరళమైన విధానంతో సరుకులు అందుబాటులోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేసారు.గత ప్రభుత్వంలో రేషన్ వాహనాల పేర్లతో కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారు అని దుయ్యబట్టారు. రేషన్ దుకాణాలు పున ప్రారంభించడం పట్ల ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అదేవిధంగా గత ప్రభుత్వం చేసిన అనవసర వ్యయాన్ని తగ్గిస్తూ అద్భుతంగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు ప్రశంసలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి కొరకు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించి త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలు కొరకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు.కార్యక్రమం లో చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు , కార్పొరేషన్ చైర్మన్లు పీలా గోవింద్ సత్యనారాయణ ,మల్ల సురేంద్ర , డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ , జనసేన చోడవరం ఇంచార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు , రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ షేక్ ఆయేషా , ప్రభుత్వ అధికారులు,స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు తీర్చడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ప్రతినిధి ,జూన్ 2, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు తీర్చడానికి పనిచేస్తానని అనకాపల్లి ఎమ్మెల్యే మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ మరో మారు స్పష్టం చేశారు. కసింకోట మండలంలో కొన్ని గ్రామాలకు దీర్ఘకాలంగా విద్యుత్ సరఫరా లో లోపం ఉండడంతో వాటిని తీర్చి



నిరంతర విద్యుత్ అందించేందుకు కొణతాల భారీ ప్రయత్నమే చేశారు. దీంతో ఆయా గ్రామాల విద్యుత్ సమస్యలు తీర్చడానికి అధికారులు సోమవారం నుండి పనులు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే గత మూడు సంవత్సరాల క్రితం వర్షాల కారణంగా 11కె వి తాళ్ళపాలెం రెక్స్02 ఫీడర్ సోమవరం గ్రామం వద్ద రైల్వే క్రాసింగ్ లో భూగర్భ కేబుల్ పాడైపోయింది.అప్పటి నుంచి ప్రత్యామ్నాయంగా బుచియ్యపేట మీదగా విద్యుత్ ఇస్తున్నారు. అయితే ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యంలో అంతరాయాలు ఏర్పడడంతో ప్రజల ఫిర్యాదులతో మాజీ మంత్రి , శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ చొరవ తీసుకుని ప్రజలకు నిరంతర విద్యుత్ అందించేందుకు తక్షణమే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కొణతాల విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ఏపీ ఈపీడీసీఎల్ కశింకోట ఈ ఈ ఎస్ రామకృష్ణ, అగనంపూడి డి ఈ ఈ. డిఎస్ఎస్ ప్రసాద్ మరియు విద్యుత్ సిబ్బంది రైల్వే క్రాసింగ్ కేబుల్ కు రిపేర్లు నిర్వహించి పునరుద్ధరించారు. దీంతో కసింకోట మండలంలో గల సోమవరం, ఏఎస్ పేట ఏనుగు తుని, గంటవానిపాలెం , కొత్తపల్లి, పేరంటాలమ్మపాలెం , జగరావుపేట, బుచియ్యపేట మరియు చిన ఏనుగుతుని గ్రామాల విద్యుత్ వినియోగదారులకు మెరుగైన మరియు నిరంతర విద్యుత్ సౌకర్యంను అందించారు.తమ గ్రామాలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కొణతాల ను పలువురు ప్రజలు అభినందిస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 87 వార్డులో నగర మేయర్ పర్యటన



**గాజువాక, జూన్ 2, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించుటకు నగర మేయర్ వార్డు పర్యటన రాష్ట్ర కార్యదర్శి వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వార్డ్ ప్రధాన కాలువలో జరుతున్న టిల్టింగ్ పనులు పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్ ను కలిసి పనులు పట్ల నాణ్యత పాటించి పూర్తి చెయ్యాలని అన్నారు.వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్ మాట్లాడుతూ వార్డులో ప్రధాన రహదారికి నిధులు మంజూరు చేయించి పూర్తయ్యే విధంగా కృషి చేయాలని, ప్రధాన గెడ్డకు మరియు సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న స్థలాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరయాయి అని ఆ పనులు పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి నాయుడు, జీవీఎంసీ సిబ్బంది, వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, సూరిశెట్టి పెంటారావు,ఆనంద్ కుమార్, కాండ్రేగుల శ్రీనివాస్ నాయుడు, మల్లా రాము, బొడ్డేటి సత్తిబాబు ,సెక్రటరీ బొట్టా ప్రకాష్,కనక సత్యం, జాన్ రమేష్, చొప్ప నూకరాజు, కడుపుట్ల శ్రీను, బోండా శ్రీను, కె. నాగరాజు, కర్రి కృష్ణ, మాటూరి రాము, గోకాడ భాస్కర్,కళ్యాణ్ చక్రవర్తి,తిరుమలానగర్ అసోసియేషన్, గణేష్ నగర్ అసోసియేషన్, సచివాలయం సిబ్బంది, శానిటరీ సిబ్బంది,ఆర్పీలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో శ్రీ విశ్వ విద్యార్థుల ఘన విజయాలు



**ఆనందపురం, జూన్ 2, మేజర్‌న్యూస్:** జేఈఈ అడ్వాన్స్‌డ్ - 2025 ఫలితాల్లో విశాఖపట్నానికి చెందిన శ్రీ విశ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తరాంధ్రలోనే అత్యధిక ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారని కళాశాల చైర్మన్ కే ధర్మరాజు తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు భవిష్యత్తులో ప్రముఖ సాంకేతిక విద్యాసంస్థలైన ఐ ఐ టి ఎన్ ఐ టి, త్రిబుల్ ఐ టి లలో చేరేందుకు అర్హత పొందారన్నారు. ప్రధాన ర్యాంకులు సాధించిన విద్యార్థులు: జాతీయ ర్యాంక్ బి. నవదీప్ రాజు 31, ఏ. తారక్ రామ్ 151, ఎల్. హరికేశ్ 519, హెచ్ .వెంకట హేమ వర్ధన్ 592, కె. బాలరాం 706గా, బి. శణ్ముఖ నాయుడు 765 యు. జయంత్ కుమార్ 953 వై. రాజశేఖర్ 1522, డి. రవిరాజు 1917,పీ. నితీష్ కుమార్ 2396, జాతీయ ర్యాంకులు సాధించారన్నారు.

1000 ర్యాంకు లోపు - 7 మంది, 5000 ర్యాంకు లోపు - 30 మంది, 10000 ర్యాంకు లోపు - 52 మంది మొత్తం 297 మంది విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ప్రవేశానికి అర్హత సాధించారన్నారు.

ఈ సందర్భంగా కాలేజీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో శ్రీ విశ్వ విద్యాసంస్థల చైర్మన్ కె. ధర్మరాజు మాట్లాడుతూ, "ఈ ఫలితాలు మా విద్యాసంస్థ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇది మా అధ్యాపక బృందం కృషి, తల్లిదండ్రుల సహకారం, మరియు విద్యార్థుల అంకిత భావానికి ఫలితం," అని పేర్కొన్నారు.

డైరెక్టర్ పీ. సూర్యనారాయణ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థుల విజయాలతో సంస్థకు గర్వకారణంగా ఉందన్నారు.

# ఎం డి యు వ్యవస్థను రద్దు చేయకుండా కొనసాగింపునకు పునరాలోచన చేయాలి

## కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న చింతపల్లి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు పుష్పలత

**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల లో కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను విస్మరించి వైకాపా ప్రభుత్వంలో రేషన్ లబ్ధిదారు ల సౌకర్యార్థం తీసుకువచ్చి, అమలు పరచిన ఎం డీ యు ల వ్యవస్థను నీరుగార్చి, రేషన్ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టే విధానానికి కూటమి ప్రభుత్వం తెరతీయడం బాధాకరమని చింతపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ లో డీ ఆర్ డిపో ల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీలో ఆనాడు అనేక అవకతవకలు చోటు చేసుకునేవన్నారు. అటువంటి పరిస్థితిని చక్కదిద్ది రేషన్ లబ్ధిదారు లకు పారదర్శకంగా నేరుగా ఇంటికే రేషన్ అందించే విధానాన్ని వైకాపా ప్రభుత్వం తీసుకు రావడమే గాక, ఆ విధానం ద్వారా ప్రజల మన్నన లు పొందిందన్నారు. దాన్ని చూసిన కూటమి ప్రభుత్వం కేవలం వైకాపా తీసుకువచ్చిన ఆ పథకాన్ని నీరుగార్చేందుకే యం డీ యు వ్యవస్థ ను రద్దు చేసి పాత విధానం లో డీ ఆర్ డిపోల వ్యవస్థ ను తెర మీదకు తీసుకు వచ్చిందని ఆరోపించా రు. ఈ విధానం వలన రేషన్ లబ్ధిదారులకు తీవ్ర అన్యా యం జరుగుతుందని ఆమె అభి ప్రాయం వ్యక్తం చేశారు. ఎం డి యు వ్యవస్థ ద్వారా ఇంటింటికి రేషన్ అందించడం వలన గడచిన ఐదేళ్లలో ఎటు వంటి ఇబ్బందులు తలెత్తలే దన్నారు. అటువంటి వ్యవస్థ ను తొలగించి పాత విధానంలో డి ఆర్ డిపోల ద్వారా సరుకు లు అందించ డం వలన వృద్ధు లు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన అనేక మంది రేషన్ లబ్ధిదారులు రేషన్ పొందే భాగ్యానికి దూరం అవుతా రని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మన్య ప్రాంతం లో డి ఆర్ డిపోలకు కిలో మీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితులు ఉన్నాయని, అటువంటి చోట ఈ విధానం మరింత ఇబ్బందులు కలిగి స్తుందని, వర్షాకాలంలో అయితే వాగులు వంకలు దాటవ లసిన పరిస్థితులు ఉన్నాయని, ఇటువంటి వాటిని దృష్టిలో పెట్టుకుని మన్య ప్రాంతంలో ఎండియు వ్యవస్థ ద్వారానే నిత్యవసర సరుకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం పునరా లోచన చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.



## మీ కోసం దరఖాస్తుల స్వీకరణ: ఎంపీడీవో శ్రీనివాసరావు




**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ఏర్పాటు చేసిన మీ కోసం కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లబ్ధిదారులు దరఖాస్తులు సమర్పించినట్లు చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన చింతపల్లి మండల పరిషత్ కార్యాలయం లో ప్రతి సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు "మీకోసం" కార్యక్రమం నిర్వహించుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారని అన్నారు. ఇందులో మండలంలోని తాజంగి గ్రామానికి బస్సు సౌకర్యం ను పునరుద్ధరించా లని దరఖాస్తులు వచ్చాయని అన్నారు. రెవెన్యూ శాఖ కు సంబంధించిన దరఖాస్తులు కూడా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# బిఎస్ఎన్ఎల్ సెల్ సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## ఎర్రబొమ్మలు సర్పంచ్ పండయ్య



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** మండలం లోని రోలంగి గ్రామంలో ఏర్పాటు చేసిన బి ఎస్ ఎన్ ఎల్ సెల్ టవర్ ద్వారా సెల్ సేవలను సెల్ వినియోగదారులకు అందేలా సంబం ధిత అధికారులు చర్యలు చేపట్టాల ని ఎర్రబొమ్మలు సర్పంచ్ లోతా పండయ్య అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండ లంలోని ఎర్ర బొమ్మలు పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం బి ఎస్ ఎన్ ఎల్ సెల్ టవర్లను అధికారులు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో భాగంగా పంచాయతీలోని సాడిక, పారికలు పెద్దూరు, రోలంగి, సీతారాంపురం కొండ వంచుల, తప్పలమామిడి, జెర్రిగెడ్డ తదితర గ్రామాలలో బి ఎస్ ఎన్ ఎల్ టవర్ లు ఏర్పాటు చేశారన్నారు. అయితే టవర్ లు ఏర్పాటు చేసి మూడేళ్లు కావస్తున్నా బి ఎస్ ఎన్ ఎల్ టవర్ ద్వారా సెల్ సంకేతాలు మాత్రం అందుబాటులో లేవన్నారు. దీంతో బి ఎస్ ఎస్ ఎల్ రీఛార్జ్ చేయించు కున్నప్పటికీ, ఉప యోగ పడటం లేదన్నారు. సెల్ సంకేతాలు లేక పోవడంతో పంచాయతీ కార్యా లయం (సచివాలయం ద్వారా) ద్వారా అందవలసిన సేవలను పంచాయతీ పరిధిలోని ప్రజలు గ్రామస్తులు పొందలేక పోతున్నార న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బిఎస్ ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# డి ఆర్ డిపోల ద్వారా అందించే నిత్యవసర సరుకులను సద్వినియోగం చేసుకోండి

## జిసిసి డిఎం వెంకటేష్, తెదేపా నాయకుడు లక్ష్మణరావు.



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** గిరిజన సహకార సంస్థ, డి ఆర్ డిపోల ద్వారా అందిస్తున్న నిత్యవసర సరుకులు, రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ బుక్కా వెంకటేష్, స్థానిక తెదేపా సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న (పున: ప్రారంభించిన)డి ఆర్ డిపోల ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ కార్య క్రమాన్ని మండలం లోని చౌడుపల్లి డి ఆర్ డిపో లో ఆదివారం లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఎండియు ల ద్వారా రేషన్ లబ్ధిదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందని పరిస్థితి ఉండేదన్న విషయాన్ని గమనించిన కూటమి ప్రభు త్వం ఆ విధానానికి స్వస్తి పలికి ప్రతి నెల ఒకటవ తేదీ నుండి 15 వ తేదీ లోపు డి ఆర్ డిపోల ద్వారా రేషన్ లబ్ధి దారులకు నిత్య వసర సరుకు లు అందించేందుకు వెసులుబాటు కల్పించా రన్నారు. ఈ విధానం వలన రేషన్ లబ్ధిదారులు తమకు వీలున్న రోజులలో డిఆర్ డిపోలకు వచ్చి నిత్యవసర సరుకులు తీసుకు నేందుకు వీలుంటుందన్నారు. 65 ఏళ్లు నిండిన, అదేవిధంగా విక లాంగులు, దీర్ఘకాలిక రోగులకు సేల్స్ మాన్ ల ద్వారా ఇంటికే సరుకులను పంపించే కార్య క్రమం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియ జేశారు. అనంతరం ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ జీ లలిత, జిసిసి మేనేజర్ సుగునాదం లు ప్రసంగించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కూటమి నాయకులు దేపూరు వెంగళయ్య, అరడ వీర బాబు, శెట్టి నాగేశ్వర రావు, మధు, లోచల శాంతారావు, వీఆర్వో పద్మ, వైకాపా నాయ కుడు జీ సింహాచలం, స్థానిక సేల్స్ మాన్ కిల్లో అర్జున్, రేషన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాలు, గృహాలు కోల్పోతున్న గిరిజనులకు ప్రత్యామ్నాయం చూపండి



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** గిరిజన చట్టాలు, హక్కుల ననుసరించి దుకాణాలు, గృహాలు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నయం చూపించిన తర్వాతనే ఖాళీ చేయించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు . అల్లూరి జిల్లాలో రహదారుల విస్తరణలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోనూ రహదారి విస్తరణ చేపట్టారు. ఆర్ అండ్ బి స్థలమైతే 40 మీటర్లు. పంచాయితీ స్థలం అయితే. 30 మీటర్లు ఇప్పుడు న్న ప్రధాన రహదారి నుంచి చుట్టుపక్కల ఉన్న దుకాణా లు, గృహాలు ఖాళీ చేయాలని న్యాయస్థానాల ఉత్తర్వులు, ప్రభుత్వ అధికారుల ఆదేశాలతో శనివారం చింతపల్లిలో ప్రధాన రహదారికి ఇరువైపులా నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించడం జరుగు తుందన్న నేపథ్యంలో సోమవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి ఉప తహసిల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది ఐదవ షెడ్యూల్ గిరిజన ప్రాంతమని సర్వ అధికారాలు గిరిజన సలహా మండలి సూచనతో రాష్ట్ర గవర్నర్ కి మరియు రాష్ట్రపతికి తప్ప పరిపాలిస్తున్న ప్రభుత్వాలకి గిరిజన చట్టాలు, హక్కులు భూమిపై అధికారం లేదని, గతంలో సమత స్వచ్ఛంద సంస్థ మరియు బిర్లా కంపెనీ మధ్య జరిగిన చర్చలో గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ అని గుర్తు చేశారు. అటువంటప్పుడు ప్రభుత్వం చెప్పిందని, న్యాయ స్థానములు ఆదేశించిందని. ఆదివాసి గిరిజన దుకాణాలు, గృహాలు ఎలా తొలగిస్తారని ప్రశ్నిం చారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇల్లులు భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి ప్రత్యా మ్నాయం చూపిన పుడే తొలగింపులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని చిన్నయ్య పడాల్ కోరారు, లేకపోతే బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయము నకు తరలి వస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గిరిజన దుకాణాలు, గృహాలు కోల్పోతున్న బాధితులు వసుపరి హంసరాజు, ఆటో యూనియన్ అధ్యక్షుడు రమణ, సాగిన రామరాజు. నరేష్. ఉమా. గంగన్నపడాల్. జల్లి సుధాకర్. మరియు బాధితులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోతున్న నిరుద్యోగ యువతకు ప్రత్యామ్నాయం చూపండి



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఉపాధి కోల్పోతున్న నిరుద్యోగ గిరిజన యువతకు ప్రత్యామ్నాయం చూపాలని ఎంపీపీ కోరాబు అనుష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతు రాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు అన్నారు. సోమ వారం వారు మాట్లాడుతూ రహదారి విస్తరణ, అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ ను తాము స్వాగతిస్తున్నా మన్నారు. ఈ క్రమంలో ఉపాధి కోలతున్న నిరుద్యోగ గిరిజన యువతకు ప్రత్యామ్నాయం చూపవలసిన అవసరం అధికారులపై ఉందన్నారు. ఇప్పటికే జీవో నెంబర్ 3 రద్దు కావడం వలన మన్య ప్రాంతం లో గిరిజన యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నా రు. అలా నిరుద్యోగులుగా ఉన్న అనేక మంది గిరిజనులు ఉపాధి అవకాశాల పేరిట బడ్డీలు ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు నిర్వ హించుకుంటున్నా రన్నారు. రహదారి విస్తరణ పేరిట న్యాయస్థానాల ఉత్తర్వుల మేరకు రహదారులు భవనముల శాఖ కు చెందిన ప్రభుత్వ స్థలాలలో ఉన్న బడ్డీలను అదే క్రమంలో రహదారులకు ఇరువైపులా ఉన్న దుకాణ సముదాయా లను తొలగించడం వలన అనేక మంది ఉపాధి కోల్పో తున్నారన్నారు. వారిలో నిరుద్యోగ యువత కూడా ఉందని అలా ఉపాధి అవకా శాలు కోల్పోయిన గిరిజన నిరుద్యోగ యువతకు ప్రత్యా మ్నాయం చూపాలని ఈ సందర్భంగా వారు పాలకులు, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వెన్నుపోటు దినాన్ని విజయ వంతం చేద్దాం



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని గాలికి వదిలేసిన తెదేపా జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు, అరాచకాలు అన్యాయాలపై వైకాపా ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 4న తలపెట్టిన వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎంపీపీ కోరా బు అనూష దేవి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు .వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు ఆధ్వర్యంలో సోమవారం ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం లో సుభిక్షంగా ఉన్న సంక్షేమాన్ని కూటమి ప్రభు త్వం మూడు ముక్కలాట గా మార్చిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా, వైకాపా ప్రభుత్వంలో ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి సరఫరా చేసిన నిత్యవసర సరుకుల పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి కల్పించా రన్నారు. వెన్నుపోటు పొడవడం, మోసాలు, అరాచకాలు, అన్యాయాలు చేయడం చంద్రబాబు ప్రభుత్వానికి కొత్తేమీ కాదన్నారు. సూపర్ సిక్స్ పథకాల పేరిట ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఏడాది కావస్తున్నా, వాటిని అమలు అమలు పరచకుండా నమ్మిన ప్రజలను నిలువునా మోసగించారన్నారు. అటు వంటి వెన్నుపోటు, మోస పూరిత ఆలోచనలు కలిగిన చంద్రబాబు పాలనకు నిరసనగా వైసిపి పిలుపు నిచ్చిన వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి వెన్ను పోటు దినం పోస్టర్ ను విడుదల చేసి చంద్రబాబు నాయుడు నియంతృత్వ పాలనకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లీ సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరి రైతులు పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

**- 90% రాయితీపై విత్తనాలు అందించడం అభినందనీయం**

**- లంబసింగి ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి**



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** 90 శాతం రాయితీపై పంపిణీ చేసే పచ్చిరొట్ట విత్తనా లను సద్వినియోగం చేసుకోవా లని లంబసింగి ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి అన్నారు. మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం లమ్మసింగి గ్రామంలో పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు. మండల స్థాయిలోని కూటమి పార్టీలకు చెందిన నాయకులు హాజరైన ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 90% రాయితీ పై రైతులకు పచ్చిరొట్ట విత్తనాల ను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ 90 శాతం రాయితీపై వ్యవసాయ శాఖ పంపిణీ చేస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసికొని నేల సారాన్ని పెంచుకొని నాణ్య మైన అధిక దిగుబడులు సాధించాలని రైతులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో లంబసింగి పంచాయతీ కార్యదర్శి పి అప్పలరాజు, కూటమి పార్టీలకు చెందిన జనసేన, బిజెపి పార్టీల మండల అధ్యక్షులు బుజ్జి బాబు, బాలకృష్ణ, కూటమి నాయకులు, ఉద్యాన సహాయ కులు ఎస్ కైలాష్ అధిక సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

### రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులు అనుభవించే అవకాశం

## ఆదివాసీలకు ఉందో లేదో చెప్పాలి

**గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర**



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగం తమకు కల్పించిన చట్టాలు, హక్కులు అనుభవించే అవకాశం తమకు ఉందో, లేదో ప్రభుత్వా లు, న్యాయస్థానాలు చెప్పా లని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర అన్నారు. గత నెల 31వ తేదీన శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో ప్రారంభించిన జీపు జాత అల్లూరి జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి సోమవారం చేరుకుంది.ఈ సందర్భం గా పాత బస్టాండ్ లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రాజ్యాంగంలో పొందు పరిచిన చట్టాలు, హక్కులు ఉన్నప్ప టికీ, వాటి ద్వారా సంక్రమించే ఉద్యోగాలు తమకు లేకుండా చేశార ని, ఆదివాసి ప్రాంతంలో ఉన్న తాము ఆదివాసి గిరిజనులమో, కాదో ప్రభుత్వాలు న్యాయస్థానాలు చెబితే బాగుంటుందని, పరిపా లిస్తున్న ప్రభుత్వాలపైన. తీర్పు లిస్తున్న న్యాయస్థానాల పై ఆయన మండిపడ్డారు. గిరిజనులకు ప్రత్యేక డిఎస్సి, 100% ఉద్యోగాలు ఇవ్వాల ని, జీవో నెంబర్ 3 రద్దు చేసినప్ప టి నుంచి గిరిజనుల పక్షాన ఆదివాసి గిరిజన సంఘం ప్రభుత్వాలపైన బలమైన పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని విమ ర్శించారు ఏజెన్సీలో బంద్ లు కూడా చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి ప్రతిపక్ష నాయ కుడు చంద్రబాబు నాయుడు, అల్లూరి జిల్లా అరకువేలి సభలో వచ్చి జీవన భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారని, అయినా రాష్ట్ర వ్యాప్తంగా తీసుకున్న జనరల్ డీఎస్సీ తప్ప జీవో నెంబర్ 3 కి చట్టబద్ధత లేదని, గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ రాలేదని ఆరో పించారు, ఏజెన్సీ ప్రాంతంలో




100% ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని. మిగతా రెండో ఆప్షన్ అమలు చేస్తే గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంతంలో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ అమలు వలన ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు 76 పోస్టులకు ఆదివాసులకు దక్కేది కేవలం 42 మాత్రమే అని. గిరిజన మంత్రి ఆదివాసులకు 2 వేల పోస్టులు వస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గిరిజన ప్రాంతంలో టూరిజం పేరుతో గిరిజనేతరులు కాటేజీలు కట్టి భూ దోపిడికి గురి చేస్తున్నారని అక్కడే 1/70 భూ బదలాయింపు చట్టం కనుమరుగవుతుందని, అందుకే ఒకవైపు మాకు ఉద్యోగాలు రాకుండా పోయి. మరో వైపు చట్టం ఉన్నప్పటికీ గిరిజన భూములు గిరిజనేతరుల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో బతికే ఆదివాసిలు గిరిజనులు అవునో , కాదో ప్రభుత్వాలు చెబితే మంచిదని ప్రశ్నించారు. అనంతరం ఆదివాసి ట్రస్టులో డబ్బులు కట్టి మోసపోయిన బాధితులు కిల్లో సురేంద్ర కి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభు త్వానికి లేఖ రాస్తామని బాధితులకు ఆయన హామీ ఇచ్చారు. ఆదివాసి ట్రస్ట్ బాదితులు చిక్కుడు అశోక్ వండలం బాలయ్య. కృష్ణ, చింతపల్లి లో రహదారి విస్తరణలో భాగంగా దుకాణాలు గృహాలు కోల్పోతున్న ఆదివాసి గిరిజనులు మరో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్య క్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అశోక్. చింతపల్లి, జికె వీధి మండలాల ఆదివాసి గిరిజన సంఘం నాయ కులు. పాంగి ధనుంజయ్, పాంగి బాలయ్య. సాగిన చిరంజీవి. మజ్జి రాంబాబు. కిలో సింహాచలం. శేఖర్. సోమలింగం.తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయకు చేరిన జీపు జాత



(అరకులోయకు చేరుకున్న జీపు జాత నిర్వాహకులు)

**అరకులోయ, జూన్ 2, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ గిరిజన యువతీ, యువకుల జీవనోపాధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర,జిల్లా నాయకులు కిల్లో.సురేంద్ర,ఎ. అశోక్,పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత పోస్టులు మినహాయించి,గిరిజన ప్రాంత అభ్యర్థుల కోసం ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు చేపట్టిన రాష్ట్ర జీపు జాత అరకులోయకు సోమవారం చేరుకుంది.వివిధ ప్రాంతాల్లో జీపు జాత నిర్వహించి అరకు లోయకు విచ్చేసిన ఆదివాసులకు శరభగుడ గ్రామ గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసీ నాయకులు సురేంద్ర,అశోక్, బాలదేవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే పోరాటం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని వారు పేర్కొన్నారు. స్పెషల్ డీఎస్సీ సాధనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జీపు జాత కార్యక్రమాన్ని చేపట్టి గిరిజన ప్రాంత నిరుద్యోగ అభ్యర్థినీ, అభ్యర్థులకు చైతన్య పరుస్తున్నామన్నారు. ప్రభుత్వ హామీలు అమలు కాకపోతే పోరాటానికి సిద్ధంగా ఉండాలంటూ జీపు జాతలో పిలుపునిస్తున్నట్టు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చట్టు. మోహన్,ఆదివాసీ గిరిజన సంఘం, యుటిఎఫ్,సిఐటియు నాయకులు కిండంగి. రామారావు,జి.బుజ్జిబాబు, మగ్గన్న,సహదేవ్,వి. మహేశ్వర రావు,గుజ్జెల. సురేష్, విజయ్ కేశవరావు, చిన్న, ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ కిల్లో. జగన్నాథం, కో కన్వీనర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే, జనసేన పార్టీ లక్ష్యం

**జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగబాబు**



**చింతపల్లి, జూన్ 2, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ప్రథమ ప్రాధాన్యత కార్యకర్తల సంక్షేమ మేనని ఆ పార్టీ ఎమ్.ఎల్.సి, రాష్ట్ర కార్యదర్శి కొణిదెల నాగబాబు అన్నారు. కారు ప్రమాదంలో ప్రమాదవ శాత్తు మరణించిన జన సైనికుల కుటుంబాలకు విజయవాడలో సోమవారం చెక్కుల పంపిణీ చేశారు. ఇందులో భాగంగా చింతపల్లి కి చెందిన కంచర్ల హరికృష్ణ గత ఏడాది తీర్థ యాత్రలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో విజయవాడ సమీపంలో రహదారి ప్రమాదం లో మృతి చెందారు. మొదటి నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్ కు వీరాభిమాని కావడంతో పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసు కున్నారు అధినేత పవన్ కళ్యాణ్ తమ కార్యకర్తల క్షేమం కోసం 500 రూపాయలు కట్టి ఇన్సూరెన్స్ సౌకర్యం పొందితే ఏడాదిలో ప్రమాదవ శాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రమాద భద్రత భీమా సౌకర్యం కల్పిస్తు న్నారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ మరియు పాడేరు ఇన్చార్జి డా.. గంగులయ్య, జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, మండల ఉపాధ్యక్షుడు కిముడు కృష్ణమూర్తి ల సమక్షంలో హరికృష్ణ సతీమణి జ్యోతికి నాగబాబు చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయ ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తన సొంత నిధులతో కార్యకర్తల క్షేమం కోసం భీమా పాలసీ ప్రారంభించిన ఏకైక పార్టీ జనసేన అని,మారుమూ ల కుగ్రామాల కార్యకర్తలు కూడా పవన్ కళ్యాణ్ ని భగవంతు నిలా భావిస్తున్నా రన్నారు. కంచర్ల హరికృష్ణ కుటుంబాన్ని విజయవాడ ఆహ్వానించి ఐదు లక్షల బీమా చెక్కు నాగబాబు చేతుల మీదుగా అందించడం అభినందనీయం అన్నారు. దీంతో కార్యకర్తల సంక్షేమానికి జనసేన పార్టీలో ఎంత ప్రాధాన్యత ఉందో అర్థమవు తుందన్నారు .ఈ కార్యక్రమం లో ఆ పార్టీ యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, హరికృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.